# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక




**Visit TFAS Home Page http://www.tfas.net ƒ March – April 2005**


Telugu Fine Arts Society (TFAS)
c/o Dr. Ramakrishna Seethala
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550



PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick, NJ
08901


Return Service Requested

# Stone & Tile Outlet

## Warehouse Outlet - Factory Direct to You

- **Granite**
- **Slate**
- **Travertine**
- **Marble**
- **Ceramic**
- **Tumbled Stones**
- **Porcelain**
- **Onyx**
- **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

In-House Designers · Free Estimates · Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops · Vanities · Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

17 West Kincaid Drive, Princeton Junction, NJ 08550

# తెలుగు జ్యోతి

సంపుటి : 22 సంచిక : 2

మార్చి - ఏప్రిల్ 2005



**Board of Trustees 2004 & 2005**

**President**
*Dr. Ramakrishna Seethala*
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550
(609) 936- 9195
president@tfas.net

**Vice-President**
*Dr. Premanand Nandiwada*
15 Mocking Bird Ave.
Colts Neck, NJ 07722
(732) 683-0827
vicepresident@tfas.net

**Secretary**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-7705
secretary@tfas.net

**Treasurer**
*Dr. Rathnam Chaguturu*
3 Edith Court
Princeton Junction, NJ 08550
(609) 275-9521
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Janani Krishna*
(732) 957-0404
jananikrishna@comcast.net

**Youth Services**
*Mrs. Madhavi Vemuri*
(732) 251-4983
vemurisr@aol.com

**Membership Services**
*Mr. Pingali Subba Rao*
(973) 635-2467
membership@tfas.net

**IT Services**
*Mrs. Manju Bhargava*
(973) 983-0596
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Founder Editor:** Late Dr. Kidambi Raghunath

**Editor: Dr. Murty P.Bhavaraju,** Email: bhavaraju@optonline.net, Phone: (908) 252-9434; Address: 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Mr. Anantha Sudhaker Uppala, Mrs. Radha Kasinadhuni
**Editorial Committee:** Dr. Ramakrishna Seethala, Mrs. Manju Bhargava, Dr. Prasad Chodavarapu, Mr. Diwakar Peri, Mrs. Syamala Dasika, Dr.Pemmaraju Venugopala Rao.


## మా మాట

తెలుగు జ్యోతి పాఠకులకు పార్థివనామ సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఉగాది ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని ఇచ్చి ఎనలేని సంతోషాన్ని అందించాలని ఆశిస్తున్నాను. చలి గజగజలు, మంచు గిజగిజలు, మోడువారిన చెట్ల జాలిచూపులు, పొడుగాటి రాత్రిళ్ళు - ఇకపై వీటికి సెలవులు. వెచ్చని వాతావరణం, పచ్చని చెట్లు, ముచ్చటైన సాయంత్రపు వెలుగులు ఆహ్లాదానికి ఆరంభం, మొదలైందిక ఉగాది సంరంభం. ఏప్రిల్ 9న ఉగాది అయితే, ఇదే నెల 23న న్యూయార్క్ తెలుగు సంఘం, 30న డెలావర్‌వాలీ తెలుగు సంఘం, మే 7న తెలుగు కళాసమితి ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అంటే మనం ఓ నెలపాటు ఈ పండగను జరుపుకోవచ్చన్నమాట. మరి మీరంతా ఈ కార్యక్రమాలన్నింటికి విచ్చేసి వాటిని జయప్రదం చేయడంతో పాటు ఉగాది రుచులను ఆస్వాదించాలని మా విన్నపం. మీ,

\- అనంత సుధాకర్

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | మామాట | 3 |
| 2 | From the President | 5 |
| 3 | మెఱుపులు - వేమూరి వేంకట రామనాథం | 9 |
| 4 | ఇది కథకాదు -కిరణ్మయి | 11 |
| 5 | ఉగాది నాడు -పి.యస్. రావు | 12 |
| 6 | పొరపాటు - నోరి రాధిక | 17 |
| 7 | Community News | 21 |
| 8 | మట్టిబొమ్మ -శ్యామలాదేవి దశిక | 22 |
| 9 | అమ్మ -సన్యాసి | 22 |
| 10 | Yes... It is True, but Why? -Murthy Bhavaraju | 23 |
| 11 | Proud to be an Indian | 23 |
| 12 | ప్రపంచ వనితలు -సాయిలక్ష్మి | 28 |
| 13 | సర్వధర్మ సేవాకేంద్రం | 29 |
| 14 | ఆశృతర్పణం -వడ్లమాని కార్తీక్ | 33 |


### ముఖ చిత్రం

సదైకరూప రూపాయ విష్ణవే ప్రభవిష్ణవే నమోస్తుతే!

\-చలం



పార్థివ ఉగాది శుభాకాంక్షలు.




**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

## FROM THE PRESIDENT ....

Namaste. TFAS wishes you and your family Prosperity and Happiness for Ugadi. With the start of Spring season we will have nice flowers and nice weather and forget the miserable cold winter. Sri Rama Navami Greetings to you all and wishing prosperity, longevity, happiness and wisdom.

TFAS celebrated Trimurthy Day on Sunday, March 19, 2005 at Sri Venkateswara Temple (Bridgewater) Auditorium in collaboration with Hindu Temple and Cultural Society of USA, The Telugu Cultural Center and The Carnatic Music Association of North America. The program was well organized, and well participated by lot of teacher-student groups in the New Jersey area. This program was a great success with attendance of over 750. I commend the TFAS treasurer Munirathnam Chaguturu for taking the lead role in planning, organizing and executing this perfect music concert. His organizing committee consisting of Manju Bhargava, Arvind Narasimhan, Venkat, Lakshmi Vanguri, Ramakrishna Chalikonda and Sujatha Vemparala worked relentlessly on the details of the program. Manju Bhargava and Venkat did a wonderful job as MCs and got the program finished in time. I also thank Lakshmi Vanaguri for organizing Lunch and snacks for the attendees. On the behalf of TFAS, I thank all the Annapoornas who brought the food and the volunteers who served food and hot beverages. Our grateful appreciation to the attendees for their excellent support in making the Trimurthy day celebrations a great success.

As I mentioned in my first message when the present executive committee took the office, our executive committee wanted to work cohesively with other local organizations with similar interests in carrying out programs. We unanimously agreed to seek for collaboration with CMANA for the Trimurthy Day and it was very rewarding as we had lot of help in conducting a flawless program, well attended and well appreciated by the parents of the students participated and the teachers.

Donations collected by TFAS for Tsunami Victims Relief Fund amounted to $5000. These donations are channeled through HELP foundation to help the Tsunami orphan children from Nagapatnam by placing them in orphanages. Thanks to all the donors for your generosity.

On behalf of the members of Executive Committee, it is my pleasure to extend our invitation to you and your family for TFAS Ugadi Function on May 7, 2005 at Matwan High School from 5-10 PM. I strongly encourage people who want to participate in the cultural programs to contact me or any of the TFAS trustees immediately. The details are posted on TFAS web (www.tfas.net). TFAS will be holding Tennis Tournaments for all age groups in this summer and the details will be posted in the TFAS web. I hope that a lot of people will participate and make it a grand success. Please contact trustees for more details.

**-Ramakrishna Seethala**

**Trimurthy Day 2005 Accounts**
**Sri Venkateswara Temple Auditorium, NJ**

| **Description** | |
|---|---|
| Total Attendees | 725+ |
| **Donations received** | **$2645.00** |
| **Expenses** | |
| Posters | $9.83 |
| Poster Prizes | $120.00 |
| Certificates-related | $95.11 |
| Samosas | $66.00 |
| Water | $18.00 |
| Lunch-related | $126.11 |
| Pulihora from temple Cafeteria | $60.00 |
| **Total expenses** | **$495.05** |
| **Net Income (Donations received-expenses)** | **$2149.95** |
| **Three way share of income between the Temple, TFAS and CMANA** | **$716.65 each** |

**Tsunami Relief Cash Donations March 29, 2005**

| **Donor** | **Amount** |
|---|---|
| David Allu, Roxbury, NJ | $10.00 |
| Venkata Ammu, East Brunswick, NJ | $51.00 |
| Joan Alpert, Princeton, NJ | $70.00 |
| Manju Bhargava, Randolph, NJ | $50.00 |
| Murty Bhavaraju, Bridgewater, NJ | $1743.00* |
| Pallavi Bokkisam, Morganville, NJ | $51.00 |
| Sujatha Chaguturu,West Windsor, NJ | $250.00 |
| Raju Edamadaka, Bensalem, PA | $100.00 |
| Rajitha Elisetti, Newtown, PA | $200.00 |
| Raj and Suseela Gajula, Dallas, PA | $100.00 |
| Rajasree Golla, Piscataway, NJ | $50.00 |
| Ramesh Kambam,Plainsboro, NJ | $50.00 |
| Raja Karnam, Princeton, NJ | $250.00 |
| Anil Mandapaka, Easton, PA | $150.00 |
| Mohan Mandipatla, Belleville, NJ | $25.00 |
| Rama Manne, Yardley, NJ | $100.00 |
| Sadasivaiah Meduru, Sayreville, NJ | $100.00 |
| K.S. Murthy, Morris Plains, NJ | $150.00 |
| K.V. Rao, Flushing, NJ | $1000.00 |
| Raja and Keren Seethala, Houston, TX | $100.00 |
| Ratna Seethala, Princeton Jct, NJ | $300.00 |
| Prasad Sunkara, Saline, MI | $100.00 |
| Debra Yuhas, Wrightstown, NJ | $100.00 |
| **Total** | **$5100.00** |

*Includes Company Matching

**Thanks!**

Two of the Tsunami affected/orphaned children (Siva and Praveena) are supported with the donations raised by TFAS. These two 5 year olds are at HELP Foundation (Old Bridge, NJ) sponsored Sarada Sakthi Peetam, an orphanage located near Thambarm in the outskirts of Chennai (Madras), India. TFAS thanks all the donors for their generosity, and the HELP Foundation for its humanitarian effort.

# Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

**FOR OLD FASHIONED DEDICATION AND SERVICE...**



**Sujani Murthy**
Sales Associate
International President's Circle

This is the best time to be
**MOVING UP** in your life!
**OWNERSHIP OF A HOME IS A GREAT AMERICAN TRADITION & STILL THE BEST INVESTMENT!**

I specialize in all areas of New Jersey and I can provide assistance anywhere in the USA, including school reports, new construction, resale information, and relocation packages.

Call me today for all of your real estate needs. You can reach me at (609) 750-4127 (Direct) or (609) 275-9114 (Evenings) or you can also reach me by e-mail at SujaniMurthy@Hotmail.com

I look forward to hearing from you.

**Office: (609) 799-8181 ~ Direct: (609) 750-4127**
www.ColdwellBankerMoves.com/Sujani.Murthy

©2003 Coldwell Banker Real Estate Corporation. Coldwell Banker® is a registered trademark of Coldwell Banker Corporation. An Equal Opportunity Company. Equal Housing Opportunity. Owned and operated by NRT Incorporated.

COLDWELL BANKER
RESIDENTIAL BROKERAGE

# TELUGU FINE ARTS SOCIETY

## తెలుగు కళా సమితి

Cordially Invites you to



# "Pardhiva" UGADI Celebrations




**at Matwan High School,**
**Atlantic Avenue, Aberdeen, NJ 07747**

**On Saturday, May 7, 2005, 5.00 to 10.00 PM**
**Registration: 4.30 PM**
**Dinner & Social Hour 7-8 PM**
**Cultural Program : 5 - 10 PM**

Mini Concert by Aalap, Variety Dances by students of NJ Dance Schools, Classical, Popular Vocal and Instrumental Music, Magic Show, Ventriloquism, Skit and many more.

**Donation: Members $12, Non-Members $15, Children (5-10 years) $8**

For more information, please contact

| | | | |
|---|---|---|---|
| Dr. Ramakrishna Seethala | 609 936-9195 | Dr. Prem Nandiwada | 732 683-0827 |
| Dr. Rathnam Chaguturu | 609 275-9521 | Dr. Sunita Kanumury | 973 366-7705 |
| Mrs. Manju Bhargava | 973 983-0596 | Mrs. Madhavi Vemuri | 732 251-4983 |
| Mr. Sudhakar Rayapudi | 973 208-8957 | Dr. Janani Krishna | 732 957-0404 |
| Mr. Subbarao Pingali | 973 635-2467 | Mrs. Radha Kasinadhuni | 973 366-2177 |



**Ugadi Special: Free Sacred Tulasi Plants for all the attending families (with compliments from TFAS)**



For Directions & details please visit TFAS Home Page@ **http://www.tfas.net**

# GROVE DENTAL CARE

We Speak TELUGU

## Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

# మెఱుపులు: సముద్రంలో సరిహద్దులు లేవు

- వేమూరి వేంకటరామనాధం

"ఇదినాది, అది నీది" అన్న మానవ సంకుచితత్వానికి చట్టం నిర్మించిన గీత సరిహద్దు. మన వాస్తవిక ప్రపంచంలో దీనికి ఎంతో ఆవశ్యకత ఉంది. అదేలేకపోతే, సగం మెక్సికో అమెరికాలో తాండవిస్తూ ఉండేది. అంతేకాదు, ఎన్నో దక్షిణ అమెరికా దేశస్థులు మెక్సికో ద్వారా, లేదా నేరుగా సముద్ర యానం చేస్తూ ఇక్కడ దిగబడేవారు.

కొన్ని గీతలు కేవలం కృత్రిమంగా గీయబడుతాయి. పంజాబ్ లోని రాడ్‌క్లిఫ్ గీత ఒక ఉదాహరణం. ఒక మతం వారు ఇటు అధిక సంఖ్యాకులని, మరొక మతం వారు అటు అని ఊహించి గీసిన గీత అది ఎలా వ్రాయబడితేనేం, అది బ్రహ్మ వ్రాతకన్న పటువుగా నిల్చిపోయింది, ఇండియా పాకీస్తానులకు కొంతమేర సరిహద్దుగా.

ఇండియాచైనాల మధ్య నిర్మానుష్యమైన హిమాలయ పర్వతాలలో ఒక సరిహద్దు కల్పించ బడింది. కాశ్మీర్ లో ఒక "అధికారరేఖ" (Line of control) అమలులో ఉన్నది. ఇండియా- బంగ్లాదేశాల మధ్య సరిహద్దు గీతలున్నాయి. కొంత కాలం క్రిందట ఎవరు తలపోయనివి. ఒక దేశం నుండి మఱొక దేశానికి ప్రజగాని, వస్తువులు గాని ప్రభుత్వ సమ్మతులు లేనిదే కదలటానికి వీలులేదు -- సూత్రప్రాయంగానైనా.

ఇలాంటి సరిహద్దుల తాపత్రయం సముద్రానికి లేదు. సముద్రం భూమికన్న రెండురెట్లకు మించిందని శాస్త్రవేత్తలు కని పెట్టారు. "భూమి" అన్న గ్రహంలో సముద్రానికి ప్రధమ తాంబూలం, నేలకు రెండవది, ఆవరణరీత్యా. సముద్రం నీటికి "నీది నాది" అన్న సంకుచితత్వం లేదు. తిరిగి, నేలకు ఒదిగిన నదీజలాలకు ఆ "నాని" భేదాలు, సంఘర్షణలు ఉన్నాయి. మన కృష్ణాగోదావరి జలవిభజనలలో నిరంతరం కనబడే మానవ వైరుధ్యాలే తార్కాణం. (మనమేకాదు, యూరపులో డాన్యూబ్ నీటి ఉపయోగంలో కూడ "నీనా" కలహాలు లేకపోలేదు. బల వంతులు రిజర్వాయర్లు కట్టి, బలహీనులకు నీటి ప్రాప్తి తగ్గించ గలుగుతున్నారు. ఈ విషయాల మీద అంతులేని వ్యాజ్యాలు జరుగుతునే ఉన్నాయి.

అయితే నీటికి మేటి అయిన సముద్రంలో ఈ "నీనా" భేదాలులేవు. కొంత జీవనసరళత్వం కోసం ఒక గుడ్డి నిబంధన అన్ని దేశాలు పాటిస్తున్నాయి. తన తీరాలకు ఏడు మైళ్ళ వఱకు "తనది"; అది దాటిన అంగుళం నుండి ఎవరిదీ కాదు. సముద్రం సముద్రానిదే. ఇక దానికి, దానిలో సరిహద్దులు లేవు. ఇండియన్ ఓషన్, బంగాళాఖాతం, అరేబియన్ సీ మొదలయిన పేర్లు మన భూగోళ శాస్త్ర సౌలభ్యానికోసమేకాని, ఇందులో ఏది ఎక్కడనుండి ఎక్కడ వఱకోఅన్న సరిహద్దు పరిజ్ఞానానికి తావులేదు. సముద్రంలో సరిహద్దులు లేవు అన్న మూలసూత్రం ఇటీవల భయంకరంగా నిరూపించ బడింది. ముందొక భూకంపం చెలరేగింది. 9.7 తీవ్రంగా, రెక్టర్ స్కేలు మీద అంతే, సముద్రం కదలింది. ఆకేంద్రస్థానం (ఇండొనీషియాలోని ఆషెన్ నుండి. వందపేండ్లుగా ఎవరూ ఎఱుగనంత దారుణంగా మహా భయంకర తరంగం బయలు వెడలింది దాని పేరు సునామీ (tsunami) ఇది జపాన్ భాషలో దానికి ఈయబడిన ముద్దు పేరు.

ఆ సునామీకి సరిహద్దు లేమున్నాయి? ఏ ప్రభుత్వం దాని ధాటిని ఆపగలదు? కింగ్ కాన్యూట్ ఎన్నో శతాబ్దాల వెనుకనే తన శాసనం సముద్రతరంగాలమీద పని చేయదని కనిపెట్టాడు. ఈసునామీ ఇండొనీషియాలో ఉద్భవించిన ఘోరరాక్షసి, అతి దారుణంగా కంపించిన భూమి యొక్క అవస్థను అనుసరించి యీ విషాదతరంగం విజృంభించింది. ముందు ఆషెని లోనే సుమారు లక్షమంది ప్రజను క్షణాల మీద నిర్జీవులను చేసింది.

అక్కడనుండి తరంగం ఇండియన్ ఓషన్ లో మారణ నృత్యం సలిపింది. చక్కని సముద్రతీరంగదా అని పుకెటెకు - స్వీడన్ నుండి, యితర యూరప్ దేశాలనుండి ఎన్నో మైళ్ళుగా ప్రయాణం చేసి ఆనందానుభవ భ్రమతో ఆఏటి ఒడ్డున కాళ్ళు జాపుకొని చల్లగాలిని అనుభవిస్తున్న యాత్రికులను సుమారు 4000 మందిని పొట్టన పెట్టుకుంది.

సరే, పశ్చిమంగా ఎగసి ఇండియా మీద పడింది. అండమాన్ దీవులలో హంగామాచేసి, తమిళనాడు కడ్డలూరు ప్రాంతంలో అనాదిగా సముద్రాన్ని నమ్ముకుని చేపలు పట్టుకుంటూ బ్రదుకుతున్న అభాగ్యులను పంచబంగాళం చేసింది. సుమారు 6000 మంది అని అంచనా వేశారు. పాముల ఆటగాడిని పామే కాటు వేసినట్లు, ఏటిని నమ్ముకుని బ్రతుకుతుండే వారిని ఆయేరే దయా రహితంగా మ్రింగివేసింది.

ఇక కొంచెం దక్షిణంగా దూకి సునామీ శ్రీలంక మీదపడ్డది. అసలే యేండ్లతరబడి ప్రభుత్వము, తమిళ విప్లవదారులు కొట్టుకు చస్తున్న ప్రాంతమది. ఇక్కడ ఒక విచిత్రం గమనించదగినది ఉంది. "ఇది మాది, అది మీది" అని సరిహద్దు గీసికొని ప్రాంతీయ ప్రత్యేకతను అనుభవించటానికి దశాబ్దాలుగా వేలకువేలు తమిళులు ఆత్మార్పణం చేసికొంటున్న ప్రదేశమని. ఆ-లంకలోని తమిళులకు స్వస్థానం ఒకటి కావలెనని, దానికి సరిహద్దులు నిర్ణయించుకోవలెనని, ఆశతో, పట్టుదలతో, వ్యామోహంతో పోరాడుతూ ఉన్న దేశప్రజ మీద దేశప్రభుత్వం సైనికదర్పం చూపిస్తూ ఎంతో అమంగళకరమైన సంఘటనలు

కల్పించిన ప్రాంతమది. ఒక్క క్షణంలో "నీది, నాది" అన్న వాదానికి మించినట్లు సముద్రం నిష్పాక్షికంగా ౨౦,౦౦౦కు పైగా ప్రజలను మ్రింగివేసింది. అందులో చిన్న పిల్లలెందరో! కొన్ని గ్రామాలలో యువతరం అన్నది యిప్పటిలో లేదు, అన్న విధంగా ఈ యేటిపోటు పరిణమించింది; వారందఱను తుడిచివేసింది.

ఇంతవఱకు ఆసియాఖండంలో ఈ సునామీ చేసిన మృత్యుతాండవం గమనించాం. మాలదేవు ద్వీపం మీద కూడ తన తెల్ల గుడ్డ పఱచింది. అక్కడ సుమారు ఆరవవంతు జనాభా నీటి పాలయినారని అంచెనా.

ఇక పశ్చిమంగా రేగి ఆఫ్రికాఖండం వైపు దొర్లి, ఆ సునామీ సోమాలియాపైన పడింది. ఆ దేశంలో జనులు ఇరువది యేళ్ళుగా కొట్టుకు చస్తున్నారు; "ఇది నీది అది మాది" అన్న స్థలం ఉబలాటంతో , "మీ ప్రభుత్వం మాకు గిట్టదు" అన్న రాజకీయ - ఉద్దేశ్యంతో. ఎక్కడనుండియో ఎగిరిపడుతూ ఎక్కడికక్కడ తరంగాలను చెలరేగచేస్తూ వచ్చిన సునామీ యిాఐహిక ప్రలోభాలను తాత్కాలికంగానైనా తుడిచివేసింది.

మొత్తం మీద సుమారు ౧౫౦,౦౦౦ మంది చనిపోయి నట్లు వివిధదేశాలలో అంచెనాలు వేయబడుతున్నాయి. ఈ మృత్యువులు తమయింటిలో కాని, ఏదో ఆసుపత్రిలో గాని సంభవించినవా, నిక్కమైన లెక్కలు వేయటానికి?

ఈ దురదృష్ట - అంశం, మఱొక విధంగా, ఈ వ్యాసం శీర్షికలోని అనంత సత్యం మనకు తెలియచేస్తుంది. జరిగిన సముద్ర-ఉన్మాదంలో బలి అయిన వారు ఎవరో, వారి భౌతిక-అస్థులు ఎక్కడ చిక్కుకు పోయినాయో, నిశ్చయంగా తెలియదు. వందలు వందలుగా పడిపోయిన దేహాలు తమతమ బంధువులు తమకు క్రమమని యెంచిన అంత్యక్రియలకు దక్కకుండా వారికి సామాజిక-అంత్యక్రియలు జరుగుతున్నాయి. "ఇది మా చారం" అని తహ తహ లాడే వారికి అంతకు మించిన ఆవశ్యకతను కల్పించింది యిా సునామీ, ఊపిరి కోల్పోయిన ప్రతి దేహం ఒకటే అని, వారిలో సరిహద్దుభేదాలు కాని, మతక్రమ-భేదాలు గాని అప్రస్తుతం అని. మఱొక విచిత్రం ఏమంటే, సరిహద్దులు లేని సముద్రం విజృంభణలో ఏ దేశానికి చెందిన అభాగ్యులు ఏదేశ తీరాలలో తేలారో, సరిగా స్పష్టీకరించలేము. "మాది స్వీడన్ లేక హాలెండు" "ఇది థైలాండు" అన్న భేదభావం వంటిది పంచుబంగాళమయింది.

ఇక తుది అధ్యాయానికి వద్దాం - నిజానికి అచ్చం తుదిది కాదు గాని, యిా వ్యాసానికి అలా సూచించవచ్చును. ఈ సునామీ దౌర్జన్యానికి గురియైన ప్రజా జీవితాలను తిరిగి ఒక తీరుకు తేవటంలో కావలసిన సాయం అంతర్జాతీయంగా బ్రహ్మాండంగా లభ్యమవుతున్నది. అక్కడి జపాను ౫౦౦ మిలియను డాలర్ల సహాయం ఇస్తోంది! అమెరికా ఇప్పటికి ౩౫౦ మిలియన్లకు సాయం పెంచింది. యు.యన్. వారి లెక్కల ప్రకారం ఇలాంటి ఆర్థిక సహాయం రెండు బిలియనుల దాకా అప్పుడే లభ్యమయింది. ఇది యింకా పెరిగే సూచనలు, ఆవశ్యకతలు ఉన్నాయి.

ప్రపంచంలో దూరదూరంగా ఉన్న దేశాలలో "నీ...నా" అన్న భేద చింతన తాత్కాలికంగా నైనా కొంత తగ్గి, సరిహద్దులు లేని సముద్రం లాగానే "మనము" అన్న అభిప్రాయం కొంతవఱకైన నాటుకుపోతున్నది.

జరిగిన దేదో జరిగింది, అది తారుమారు చేయటం అసాధ్యం. సరిహద్దులు లేని సముద్రం ఒక నిశ్చయ పాఠం ప్రపంచప్రజలలో ప్రభుత్వాలలో నెలకొల్ప గలిగితే, యిా అవాంతరానికి స్వస్తి వాక్యంగా ఏ ముత్తెమెత్తు అయినా ప్రయోజనం తొలకరిస్తుంది. అది యేమంటే, సౌభాగ్యానికి సరిహద్దులున్నా, దురదృష్టానికి అవిలేవు అని.

సమాపనగా మనం గ్రహించవలసినది; మానవులకు మధ్య సరిహద్దులున్నా, మానవత్వానికి లేవు; భూమి పంపకంలో సరిహద్దులున్నా, సముద్రతరంగాలలో లేవు; బ్రదుకుతీరులో సరిహద్దులున్నా, తుదిలో అవిలేవు.

ముగింపులో నేనే సాయంత్రమే (జనవరి ౨, ౨౦౦౫) విన్న బి.బి.సి. వార్తనొక దానిని పురస్కరించుకొని రెండు మాటలు మనవి చేస్తాను. లండన్‌లో ఒక ముల్లా - ఈ దారుణం గుఱించి మాట్లాడుతూ - అన్నాడట, "అది భగవంతుని వ్యూహం, ఎందుకిలా చేశాడో మనకు తెలియదు" అని. మనము అంటామే, "శివుని ఆ-జ్ఞ లేనిదే చీమ కూడ కుట్టదు," అని! కాని ఆయన ఆజ్ఞ ఎందుకిచ్చాడో మనకు తెలియదు. మనం తెలిసికొన వలసినదల్లా ఒకటే; సముద్ర తరంగాలకు సరిహద్దులు లేనట్లే, మానవుల జీవిత ఆంతర్యంలో కూడ సరిహద్దులు లేవని మనం గ్రహించాలి. ఈనాటి భూరి వితరణం - అన్నిదేశాలనుండి, తమ దేశస్థులు చిక్కు వడని వారు కూడ - మానవ హృదయాలలో శాశ్వతంగా నిలిచి పోయే పారస్పర్యంగా పరిణమించాలి. అప్పుడే మనకు ప్రకృతి నేర్పే పాఠం మనం కొంతగా నైనా అవగాహన చేసి కొన్న వారి మవుతాం.

ఈ పారస్పర్యానికి చక్కని ఉదాహరణ ఒకటి అప్పుడే మనకు గోచరిస్తున్నది. శ్రీలంకలో తమిళులు ఎన్నో ఏండ్లుగా ప్రభుత్వంతో పోరాడుతున్నారు, ఎందరో ఆత్మత్యాగం పేరిట మరణిస్తున్నారు. కాని ప్రస్తుత దౌర్భాగ్యానికి రెండు పక్షాల వారి హృదయాలు స్పందించి సహాయ కార్యక్రమాలు ఎలా చేయవలెనా అన్న ప్రయత్నాలలో పరస్పర సాంగత్యం ప్రకటిస్తున్నారు. ప్రభుత్వంతో మాట్లాడని తమిళ - ఉగ్రవాదులు ప్రస్తుత దుర్భాగ్యాన్ని ఎలా ఎదురుకొనవలెనా అన్న సమగ్ర వ్యూహంలో వారితో కలసి ప్రవర్తిస్తున్నారు. అలాగే, యిన్నాళ్ళు తమ తుపాకీలతో విప్లవదారుల నెత్తురు రాల్చిన శ్రీలంకసైనికులు నేడు తమ ప్రతికక్షుల బ్రదుకు కోసం రక్తదానం చేస్తున్నారు. మానవుల రాజకీయాలలో వ్యతిరేకతలు ఉన్నా, మావత్వం అన్నది సర్వప్రజాసామాన్యమైన దైవాంశ అని వలెనే యిలాంటి పరిణామాలు నిరూపిస్తాయి. దానికి - సముద్రంలో - సరిహద్దులు లేవు.

# ఇది కథ కాదు

- కిరణ్మయి

ప్రతిమకు హఠాత్తుగా మెలకువ వచ్చింది. ఈమధ్యకాలంలో ఇంతమంచి నిద్ర పట్టిన రోజులే చాలా అరుదు. "అలా ఎంతసేపు పడుకున్నానా" అనుకుంటూ ప్రతిమ గడియారంకేసి చూస్తే సరిగ్గా ఇరవై నిమిషాలు మాత్రమే. తనకి "రాత్రంతా నిద్ర పట్టే అదృష్టం కూడానా" అనుకుని గడచిన, గడవబోయే జీవితాన్ని తలచుకుంటూ కూర్చుంది ప్రతిమ.

తను సుమారు ముప్పై ఏళ్ళ క్రిందట చిన్న పాపను ఎత్తుకుని విమానం దిగడం, రాఘవ ఏడాది తరువాత భార్యని, కూతుర్ని చూస్తున్న సంతోషంతో ఎయిర్ పోర్టుకు వచ్చి తమని రిసీవ్ చేసుకోవడం, రాఘవ కన్నుల్లోని ఆనందం ఇప్పటికీ ప్రతిమకు కళ్ళకు కట్టినట్లుగా ఉంది.

తనకి ఏదీ కావాలని అడక్కుండానే అన్నీ అమర్చి పెట్టేవాడు రాఘవ. ఎటువంటి అసంతృప్తి లేకుండా జీవితం గడిచిపోయింది తనకు. అమెరికాలో ఇన్ని ఏళ్ళ జీవితంలో లెక్క లేనంతమందితో పరిచయాలు, స్నేహాలు, తమ యింట్లో పార్టీలు, స్నేహితుల ఇళ్ళల్లో ఏదో ఒక అకేషన్ అంటూ కలవడం, తెలుగు సంఘం ప్రోగ్రాములు, ఇలా గడిచిన సంఘటన అన్నీ సినిమా రీళ్ళలాగా ప్రతిమ కళ్ళ ముందు కదులు తున్నాయి.

రాఘవకు అందరూ తమ యింటికి రావడం, అందరితో స్నేహాలు, పరిచయాలు ఇవన్నీ చాలా సరదా. ఎవరికి ఏ సమయంలో ఎటువంటి సహాయం కావాలన్నా వెనకాడకుండా ముందుకురికే స్వభావం తనది. తను బిజినెస్ పనులపై ఏ ఊరు వెళ్ళినా అక్కడ ఉన్న ఎంతోమంది తెలుగు వాళ్ళతో పరిచయం పెంచుకుని అందరినీ వీలు చేసుకుని పలకరించి వచ్చేవాడు రాఘవ.

జీవితం కష్టసుఖాల కలయికతో ఇన్ని యేళ్ళు గడచిపోయింది. పిల్లలు పెద్దవాళ్ళయి, చదువులు, పెళ్ళిళ్ళు అయి స్థిరపడిపోయారు.

రాఘవ, తను, ఇండియాలో అన్ని ప్రదేశాలు, యూరప్ అంతా తిరిగి వచ్చారు. ఇంతలోనే ఏదో ముంచుకు వచ్చినట్లుగా, ఏ జబ్బూ చేయకుండానే రాఘవ ఈ లోకాన్ని వదలి పెట్టడం జరిగింది. ఇది ప్రతిమకు శనిపాతం. రాఘవ ఉండగా ఎప్పుడూ "రింగ్" అయ్యే ఫోను మూగబోయింది. ఇంట్లో సందడి, హడావిడి ఆగిపోయింది. తనదగ్గరి స్నేహితులు తనని వదలకుండా పరామర్శిస్తున్నా మిగిలినవాళ్ళు చాలామంది "ఏరీ, ఏమైపోయారూ? చాలమంది కనబడలేదు, వారి మాటా వినబడలేదు" అని బాధ పడే ప్రతిమకు, "ఎవరికి ఎవరు కాపలా" అని వ్రాసిన కవి మాటలు గుర్తుకొచ్చి "అందులో ఎంత యధార్ధముంది" అనుకుంది. చాలా మంది సంతోషాన్ని పంచుకున్నట్లుగా దు:ఖాన్ని పంచుకోలేరనే సత్యాన్ని గ్రహించినట్లయింది ప్రతిమకు.

రాఘవ ఎప్పుడూ "నాకు నేవూ-నీకునేనూ" అని పాడుతూఉంటే నవ్వుతూ ఉండేది ప్రతిమ. ఇప్పుడు "రాఘవా నాకు నీవు లేకుండా 'నాకు నేను'గానే మిగిలిపోయాను" అనుకుంది భారంగా ప్రతిమ.

ఈదేశంలో ఏ కష్టం వచ్చినా, ఎవరికి వచ్చినా, ఎవరికి వారు అనుభవించక తప్పదని అర్ధమయిపోయింది ప్రతిమకు.

ఇంకా ముందు జీవితాన్ని తలచుకుంటే మరీ భయంగా ఉంటుంది తనకు. లాంగ్ టర్మ్ కేర్ అనీ, రిటైర్మెంట్ అనీ, ౬౦, ౬౫ సంవత్సరాలు దాటితే డ్రయివ్ చేయడానికి సమస్యగా ఉండి, ఎవరిమీదైనా ఆధార పడవలసి వస్తే ఇక్కడి జీవితం ఎలాగా అనీ, ఇండియా వెళ్ళాలా, ఇక్కడ పిల్లల దగ్గర ఉండాలా అని రకరకాల - లోచనలతో పిచ్చెక్కినట్లుగా వుంటుంది ప్రతిమకు. ఇవన్నీ అందరూ లోచించే విషయాలే అయినా, రాఘవ ఉండగా ఇవన్నీ తనే చూసుకుంటాడని నిశ్చింతగా వుండేది. ఇప్పుడు ఒంటరి పోరాటంతో తను ఇవన్నీ లోచించక, నిర్ణయాలు తీసుకోక తప్పదు. ఏ నిర్ణయం తీసుకున్నా ఇది సరియైనదా, కాదా, రాఘవ ఉంటే ఏవిధంగా చేసేవాడూ అని అన్నీ ప్రశ్నలే! అయినా ఇన్ని మమకారాలు పెట్టుకుని అకస్మాత్తుగా వెళ్ళిపోయిన రాఘవ ఒక్కసారైనా కలలో కనబడకపోవడం చాలా శ్చర్యంగా అనిపిస్తుంది ప్రతిమకు. ఒక్క సారి కనబడి "నేను ఫలానా చోట వున్నాను, బాగున్నాను" అని చెప్తితే ఎంత బాగుండునూ అనుకుంది ప్రతిమ. "అయినా తనకు నిద్ర పడితే కదా కలలు రావడానికీ, అందులో రాఘవ కనబడడానికి" అనుకుంది వైరాగ్యంగా మళ్ళీ.

ఉన్నట్లుండి లోచనలనుండి బయటపడి గడియారం చూస్తే ప్రొద్దున ఏడుగంటలయింది. ఇంక 'నాకు నేను'గా మిగిలిపోయిన జీవితం గడపక తప్పదని నిట్టూరుస్తూ లేచింది ప్రతిమ ఇంకొక రాత్రి గడిచిందనుకుంటూ!.

# అమెరికాలో ఓ రోజు---ఉగాది నాడు!

పరిణం శ్రీనివాస రావు, Nanuet, NY

ఉదయం 7 గంటలకు
భర్త(వాసు): ఏమిటి కాఫీ తయారయిందా?
భార్య(లక్ష్మి): ఎస్, తెస్తున్నాను! తొందరేమిటి?
వాసు: అప్పుడే టైం అయిపోయింది! ఇంకా ఆలస్యమవుతే ఆ తపన్ జీ బ్రిడ్జిదగ్గర, ఆతరువాతనాపాట్లు నేను పడాలి!
లక్ష్మి: ఇవాళ ఉగాది పండుగ కదండి! సెలవు తీసుకోవచ్చు కదా?
వాసు: ఈ అమెరికాలో యెట్లాగ? అయినా మనకు ఉగాది వీకెండు కదా?
లక్ష్మి: చక్కగా ఇండియాలో అవుతే ఇవాళ సెలవు! ప్రొద్దున్నే లేచి, తలంటి పోసుకుని, కొత్తబట్టలు కట్టుకుని, ఎంచక్కా..?
వాసు: అవెప్పటి రోజులు? మీరే కాలంలో వున్నారు? లాస్ట్ ఇయర్ చూశాంగా? స్నానాలు లేవు, కొత్తబట్టలు లేవు! ఇంట్లో టి.వి., సినిమాలు, క్రికెట్ చూడ్డం తప్ప!
లక్ష్మి: మీమాటలకేం కాని, మనం ఇవాళే చేసుకుందాం! సాయంకాలం తొందరగారండి! చక్కగా తలంటి పోసుకుని, పూజా-పంచాంగ శ్రవణం చేసుకుని, పండుగ భోజనం ..పోనీ ఇప్పుడు కొత్తబట్టలు కట్టుకుని వెళ్ళకూడదూ?
వాసు: అబ్బే! వీల్లేదు! ఇప్పుడు నాకు టైంలేదు! ముందేయెందుకుచెప్పలేదు? అయినా ఆ కొత్త చొక్కా పిన్నులు తీయడానికి టైం పడుతుంది. మరి వెళ్తున్నాను! తలుపేసుకో!
మధ్యాహ్నం(టెలిఫోన్ రింగ్స్)
లక్ష్మి: ఓ! భారతి గారా? బాగున్నారా?
భారతి: ఏం లేదు, వుత్తినే పిలుస్తున్నాను !
లక్ష్మి:అన్నట్టు మొన్న మీ ఇంటి ఫంక్షన్ లో మీ పచ్చళ్ళు చాలాబాగున్నాయి! కొద్దిగా ఖారంగా వున్నా!,ఆ కేబేజీ పచ్చడి బ్రహ్మాండంగా వుంది! ముందు పోల్చుకోలేక పోయాను! మా ఆయన చాలా మెచ్చుకున్నారు! ఆ రెసిపీ కూడా అడిగి పుచ్చుకో మన్నారు !
భారతి: ఆ! ఏముందిలెండి! ఆ కేబేజి ముక్కలు మాడిపోతే, ఏం చెయ్యాలో తెలియక, వుల్లిపాయలు, వుప్పు, కారం వేసి బ్లెండ్ చేసేశాను, అంతే!
లక్ష్మి: అదా అసలు సంగతి! పోనీ లెండి, కొత్త రెసిపీ కనుక్కున్నారు! ముందు ముందు మన పార్టీలకు పనికి వస్తుంది! ఇలానే 1960 ల్లో మిషిగన్ లో మణి గారు బెండకాయ వేగింపు చేతకాక బ్లెండర్లోవేసి పచ్చడి చేస్తే అందరు మెచ్చుకున్నారు!
భారతి: అన్నట్టు ఉగాది పండుగ ఇవాళే కదూ! ఏంచేస్తున్నారు?
లక్ష్మి: ఆ! ఏమిలేదు, మా ఆయనకు చెబితే, మనకు వీకెండ్ కదా అనిచెప్పేసి నవ్వుకున్నారు! అందుకని అన్నీ మామూలే! బాబుని బస్సు ఎక్కించిన తర్వాత, స్నానంచేసి, ఓదీపం వెలిగించి, గబగబా ఓసారి 'ఆడ్ జాబ్, హోల్ సేల్ లిక్విడేటర్స్, M. M. ఫారమస్ 'చుట్టబెట్టుకుని రావడంతో, లంచ్ టైం ఆతర్వాత ఒంటిగంటనుంచి సోప్ ఒపెరాలు, stock market, All my children, Days in our lives, As the world turns, General hospital, ఆతర్వాత మళ్ళీ వంటలు!
భారతి: ఏం వండుతున్నారు? నేను నిన్న మిగిలిన కూరలు, పోయినవారం చేసిన సాంబారు, ఆ గుజరాతీ ఆవిడ దగ్గర కొన్న పుల్కాలు వెచ్చచేస్తాను! మీరేంచేస్తున్నారు?
లక్ష్మి: ఆ నేనేంచేస్తాను! నన్ను అడక్కండి! ఏం చెప్పమంటారు? మా ఆయన మిగుళ్ళు, తగుళ్ళు తినేరకం కాదు! అన్నీ ఫ్రెష్ వి కావాలంటారు! రోజూ కొత్తవి చేయలేక చస్తున్నాను! రోజూ అదేకూర, సాంబార్ అంటారు. రెండుకూరలు చేసినా ఇంతేనా అంటారు! పోనీ మీలా పచ్చళ్ళు పనికి రావు! అవి వుత్తినే నంచుకుందికి పనికి వస్తాయంటారు! చస్తున్నాననుకోండి!
భారతి: అన్నట్లు, మొన్నటి మన సంక్రాంతిఫంక్షన్ లో సుకన్య గారు తెచ్చి, చూపించిన చీరెలు చాలా బాగున్నాయి! ఎవరయినా తీసుకున్నారా?
లక్ష్మి: ఏమో తెలియదు! కానీ 250 డాలర్లు పెట్టి కొనడానికి మనకు ఏమైనా స్టాక్ లా,బాండ్ లా, కనీసం మా ఆయన ఏ కంపెనీలోను షేర్స్ అయినా కొనుక్కోరు! షేర్స్ అంటే గుర్తుకొస్తుంది! అన్నట్లు మా మహాలక్ష్మి పిలిచిందాలేదా మిమ్మల్ని?
భారతి: ఎందుకు పిలవలేదు? పిలిచింది! మీ టెంపుల్ కి విరాళం ఇవ్వకపోయినా, సునామీ నిధికి సాయంచెయ్యక పోయినా పర్వాలేదు,కాని మా శంకరమఠం అనాధులకు ఆశ్రయమిస్తే మీకు 'పుణ్యం-పురుషార్థం' అని చెప్పింది!
లక్ష్మి: నాకూ అదే లెక్చర్ ఇచ్చింది!..ఏమో! మా ఆయనకు చెప్తానంటే ఏం? సుశీలగారు ఇచ్చిన అర కాసు బంగారం, కంచి చీరె పుచ్చుకుందికి మాత్రం మీ ఆయన్ని అడగలేదేం అని పోసింది! ఏమిటో, చుట్టాలను కుంటే. ఈసిష్టూరాలు, సిందలూనూ!
భారతి: మీ చుట్టాలు మరీ దగ్గరగా లేక పోవడమే బాగుంది! మీరు అదృష్టవంతులు ఒక్క మరదలే! మాకు చూడండి. చుట్టా ఎంతోమంది ఆడబిడ్డలూ, మరుదులూ, వాళ్ళ పెళ్ళాలూను. ఏమిటో వీళ్ళ గొడవలు మరీను! ఈ మధ్య మా మరిది తమ్ముడి పెళ్ళాంకి బేబీ షవర్ ఇవ్వలేదని, ఒకటే గొడవ, వూళ్ళో అందరికీ ఇస్తామనీ ఆడిపోశారు...అంతే కాదు. మరోమరిది పెళ్ళాం అత్తగారికి రోజూ కొత్త కూరలు చేయలేక చస్తున్నానని ఒకటే గొడవ! మొగుడు వినకపోతే, ఇన్నాళ్ళ తరువాత, మనుమలు పుట్టేక పిడాకులిస్తానని కూడా గొడవ! ఇంతకీ మొన్న క్రిస్టమస్ పండుగ కి ఇంతమంది చుట్టాలు వుండి,మేం

ఒక్కళ్ళమే వండుకు తిన్నాం!
లక్ష్మి: వంట అంటే గుర్తుకొస్తుంది!వంటకు టైం అయింది. ఇక వుంటాను!

సాయంకాలం(టెలిఫోన్ రింగ్స్)

లక్ష్మి: ఎవరు? సుజాత గారా? ఇండియానుంచి ఎప్పుడు వచ్చారు?మీ సునీల్ కి పెండ్లి కుదిరిందా?ఈ శుభవార్త కోసం మేమంతా ఎదురు చూస్తున్నాం!

సుజాత: ఏం చెప్పమంటారు? మునుపేనయం! మన డా. భీమారావ్ ఇండియా వెళ్ళి చూసిన నాల్గు సంబంధాల్లో, ఒక Ph.D. పిల్లను నచ్చి, పెళ్ళిచేసుకుని, పెళ్ళాంతోసహా, నెళ్ళాళ్ళల్లో తిరిగివచ్చి , సుఖంగా వున్నాడు! మా 33ఏళ్ళ డాక్టరు పిల్లాడూ 33సంబంధాలు చూశాడు. ఒక్కరూ మావాడికి నచ్చరు. చాలామంది మాకు నచ్చిన డాక్టర్ పిల్లలనూ చూశాడు! కాని ఎవ్వరూ 'క్లిక్' అవ్వలేదంటాడు! చివరికి నడ్డి వంచి 33వ సంబంధం వప్పించాం! కాని ఇప్పుడు ఇండియా చాలా మారిపోయింది. వాళ్ళా ఈ IT, HIB జాబ్స్, తిరుగుడులు, తిప్పలు చూసి, అమెరికా వాళ్ళతో సమంగా గొంతేనమ్మ కోరికలూ, షరతులు పెడుతున్నారు! అదీ కాక, Internet లో Log in NRI match.com లు చూసి Dreaming of your soul mate, Finding one is tough, Make your own dream come true అన్న 'ఏడ్స్ లో అందరూ మాపిల్ల సితేపం, బంగారు బొమ్మ. ఫేమిలీ వేల్యూస్ అంటారు కాని , నిజానికి అందులో చాలా మంది ముసలి, ముతుకా-డివోర్సీస్ లూనూ! ఈ నెంబర్ 33 వాళ్ళు గ్రాండ్ గా పెండ్లి చేస్తారుట కాని, వాళ్ళపిల్ల కనీసం 5 ఏళ్ళు ఇక్కడ్ వుండేట్లు, ఈ లోపు wife abuseకి $50,000, divorceకి మరో $50,000, పిల్ల పుడితే ఇంకో $75,000 గ్యారంటీ కావాలిట! అంతకన్నా చికాగోలో వాళ్ళలాగ మన తదనంతరం పిల్లలపేర ఇళ్ళువ్రాసిచ్చేయుడమే మేలేమో! చూద్దాం ఏమవుతుందో? ఇంతకీ ఇవాళే కదూ ఉగాది పండుగ?

లక్ష్మి: అవునండి, ఇవాళే! మీరువస్తున్నారుగా ఈవీకెండ్ ఫంక్షన్ కి? కలుద్దాం!

సుజాత: ఏమోనండి! నాకు వెళ్లామనేవుంది, చక్కగా కంచి పట్టు చీరె కట్టుకుని, నగలు పెట్టుకుని ముచ్చటగావెళ్ళి నల్గురినీ
పలకరించవచ్చు..అదీకాక స్నో బాధ వుండదు!కాని మా ఆయన ఈ ఫంక్షన్ లు ఎంతకీమొదలుపెట్టరు!తెలిసిన పాతవాళ్ళు పెద్దగా కనిపించరు.చూసినా 'హెల్లో'తప్ప పెద్దగా పలకరించరు!వెళ్ళడం వుత్తి దండుగ నీ కోసం తప్ప అంటారు!

లక్ష్మి: అవునండి,మీ వారన్నది నిజమే! చూసిన,చేసిన 'డేన్స్ లే' మళ్ళీ మళ్ళీ చూపిస్తారు-అదీ తెలుగురాని వాళ్ళతో! వాళ్ళు ,వాళ్ళ 'డేన్సులు' అయిపోగానే లేచివెళ్ళిపోతారు, సభ్యత లేకుండా! కొత్తగా వచ్చిన IT-HIB లంతా కబుర్ల కోసం, తిండి కోసం వస్తారు.

సుజాత: మునుపేనయం. కాసేపయినా 'We belong here as Telugus' అన్నట్లు ఫీల్ అయ్యేవాళ్ళం ఆ నాలుగు క్షణాలూను! పోనీ మన భవిష్యత్,బాగోగులు గురించి ఓ అరగంట అయినా డిబేట్లు ప్రవేశపెడితే మాలాంటి వాళ్ళకూ బాగుంటుందేమో అంటారు మావారు! (తలుపుచప్పుడవుతోంది)
BYE!

----------వాసు ప్రవేశం----

------------------------

వాసు: ఎవరికి bye లు అపీను? ఇంకా టెలిఫోన్ లోనేవున్నావా? ఛీ! ఏమిటీ వాసన ఇల్లంతా!
ఇవన్నీ ఇప్పుడే వేగించకపోతే మునిగిపోయిందేమిటి?ఇంకా శనివారంకదా మీ పాట్లక్ పండుగ! (భార్య ముస్తాబు చూస్తూ) అబ్బ, ఏమిటి ఈ వేషం? ఈ రూపు? ఎవరయినా చూస్తే నవ్వుతారు!

లక్ష్మి: ఆ! మళ్ళీ మొదలు పెట్టారా? ఆ కస్సు, బుస్సులన్నీ! వూళ్ళో అందరి దగ్గరా మంచి,ఆ office లో Mary తో your dress is beutiful అనడం! అవునులెండి, నా మొహం చూడగానే అన్నీగుర్తు కొస్తాయి! ఓ మంచి మాట, ఓ appreciation communication వుంటేగా ఈ ఇంట్లో! వాటన్నిటికేం కాని ఇవాళ ఉగాది పండుగ అని తెలిసీ ఆలస్యంగా వస్తే ఎలాగండి?

వాసు: ఇంతకీ ఇవాళ తంతు, తతంగామా ఏమిటి?

లక్ష్మి: ఇప్పుడు అభ్యంగణస్నానం చేసి, కొత్తబట్టలు కట్టుకొని, రోజూలా పూజా, వీలవుతే నవగ్రహ హోమం చేసుకుని, తర్వాత పంచాంగ శ్రవణం చెయ్యాలి!

వాసు: ఎందుకు? చేస్తే ఏంవస్తుంది?

లక్ష్మి: ఇవాళనుంచీ కొత్తసంవత్సరం, pardhiva nama samvatsram మొదలు! రైతులకీ, అందరికీ పంచాంగశ్రవణంలో పంటలు. వానలు, ధాన సంపద వగైరాల గురించి భవిష్యత్ చెప్తారు!మీరు ముందు పూజ తో మొదలు పెట్టండి! నేను ఈ లోగా ఉగాది పచ్చడి చేస్తాను!

వాసు: ఉగాది పచ్చడి అంటే ఉమా గారు పోయినసారి ఎర్రగా కంబెర్రీ-నిమ్మకాయలతో చేశారు! అలాంటిదేనా?

లక్ష్మి: కాదు! ఈ సారి ఈ పచ్చడి అన్నీ... కొత్త బెల్లం, కొత్త చింతపండు, వేప పువ్వు, ధనియాలు, కాల్చిన శెనగపప్పు, అరటి పండు, కలిపి చేస్తాను!

వాసు: మరి పిండివంటలో?

లక్ష్మి: పిండివంటలు బొబ్బట్లు, చిట్టి బూర్లు, పాయసం చేశాను! సరా! మరి నాకేం తెచ్చారు?

వాసు: నీకా? 'డైమండ్ నెక్లస్, ఇయర్ రింగ్స్' సూరత్ డైమండ్స్ నుండి. రైన్ చెక్! సరా?

---

ఇందులోని పాత్రలన్నీ కల్పితాలు.ఎవ్వరినీ వుద్దేశించి వ్రాయలేదు!

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

# DR. VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board Certified Pediatrician and Associate Professor of Pediatrics at UMDNJ

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

*Dedicated & Experienced Associates*
Dr. LOVELY MATHEW,
Dr. SHARADA GOWDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospitals |
| Edison: | John F Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg Regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and Evening Hours).*
*Sunday: 9 AM - 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian languages*

# Bayshore Ophthalmology, LLC



**SUREKHA COLLUR, MD, FRCS**
Board certified ophthalmologist
**Fellowship trained in Glaucoma**

**ANTHONY J. MICALE, MD**
**Pediatric eyecare**

**GEORGE KNEISSER, MD**

Comprehensive eye exams
Cataract surgery; small incision, no stitch surgery
Glaucoma surgery
Laser surgery
Eyelid surgery
Diabetic eye exams
Contact lenses
Onsite optical shop

*New Introductory LASIK Offer!!!*

Most insurance plans accepted
Evening hours and Saturdays available
Appointments available at two locations:

721 North Beers Street
Holmdel, NJ 07733
**(732) 264-6464**

620 Shrewsbury Ave
Tinton Falls, NJ 07701
**(732) 842-2288**

**www.bayshoreophthalmology.com**

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

Call for daytime, evening, or weekend appointments (908) 927-1155

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

Attending Pediatrician at:
Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ



# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

# పొరపాటు


## నోరి రాధిక

## టాలహాస్సీ, ఫ్లోరిడా


కూతురిమాటలు విని తెల్లబోయి చూసింది రాజేశ్వరి.

''అయితే ఇప్పుడేం చేయమంటావు? అసలు ఏమిటి నీ ఉద్దేశ్యం? అని అడిగింది అయోమయంగా.

''ఏమీ లేదు. మీరు చెప్పిన ఆ ఇండియా అబ్బాయిని నేను చేసుకోను'' అంది నవ్య ఇంగ్లీషులో. ఆమెకి తెలుగు అర్థం అవుతుందే తప్ప మాట్లాడటం చేతకాదు. అందుకని తల్లీ కూతుళ్ళ సంభాషణ అంతా ఈ తీరులోనే నడుస్తోంది. రాజేశ్వరి తెలుగులోనూ , నవ్య ఇంగ్లీషులోనూ మాటలతో యుద్ధం చేస్తున్నారు.

''నిన్ను అప్పుడే చేసుకోమనటంలేదు. ముందు అసలు చూడమంటున్నాము'' నచ్చ చెప్తున్నట్లు అన్నది రాజేశ్వరి.

''అమ్మా! అతనెప్పుడూ ఇక్కడికి రాలేదు. ఇక్కడి పద్ధతులు, అలవాట్లు, జీవన విధానం ఇవేమీ అతనికి తెలియవు. అలాగే నేనెప్పుడూ పట్టుమని నెలరోజులుకూడా ఇండియాలో లేను. ఇలా వేరు వేరు దేశాల్లో పూర్తిగా వ్యతిరేకమైన వాతావరణంలో పెరిగిన ఇద్దరు అపరిచితుల్ని పెళ్ళనే బంధంతో ముడిపెడతానంటావేమిటి? దీని వలన ఎన్ని చిక్కులు వచ్చే అవకాశం వుందో ఏమన్నా ఊహించావా'' సహనంగా తల్లిని ప్రశ్నించింది నవ్య.

''అదా నీభయం! చిక్కులూ రావు. ఏమీ రావు. మీ నాన్న, నేను పెళ్ళికి ముందు అపరిచితులమే! ఇన్నేళ్ళూ సంతోషంగా మేము కలిసి లేమూ?'' నవ్య అనుమానాన్ని తేలికగా తీసేస్తూ అంది రాజేశ్వరి.

''మీ ఇద్దరి సంగతి వేరమ్మా. మీ రోజులు వేరు. పైగా మీ ఇద్దరూ ఇండియాలోనే పుట్టి పెరిగారు. మీ బేగ్రౌండ్స్ అన్నీ ఒకటే! కానీ మా విషయం అలా కాదు. నేను ఇక్కడే పుట్టాను, ఇక్కడే పెరిగాను. నా ఆలోచనా విధానానికి ఆ ఇండియా అబ్బాయికి అసలు కుదరదు'' ఖచ్చితంగా చెప్పేసింది నవ్య.

''కుదరదని ఎందుకు అనుకుంటున్నావు? అతను ప్రాక్టీసు చేస్తున్న డాక్టరు. ఇక్కడికి రాగల అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. ఆ అవకాశం నీ ద్వారా వస్తోందన్న సంతోషంతో నీతో ఎడ్జస్ట్ కావటానికి కొంచెం ఎక్కువ కృషి చేస్తాడేమో! అసలు నువ్వు అనవసరంగా వూహించుకుంటున్నావు కాని మీ ఇద్దరికీ అసలు ఎడ్జస్ట్‌మెంట్ ప్రోబ్లమ్స్ ఏవీ రానే రావేమో'' ఆశగా అంది రాజేశ్వరి.

''రాకపోవటానికంటే సమస్యలు పదింతలుగా రావటానికే ఎక్కువ అవకాశం వుంది. ఏమైనా సరే, నేనా అబ్బాయిని చచ్చినా చేసుకోను'' ఖచ్చితంగా తన అభిప్రాయాన్ని చెప్పేసింది నవ్య.

రాజేశ్వరికి నవ్యమాటలు వింటూంటే మొదటిసారిగా ఏదో భయం లాంటిది కలిగింది.

''నవ్యా! ఆ అబ్బాయి చాలా మంచివాడు. డాక్టరు. మీ ఇద్దరి భవిష్యత్తు హాయిగా సాగిపోతుంది, మీ జీవితాలకి ఏ లోటూ వుండదని ఆశపడ్డాము. కానీ నువ్వు మరీ అంత ఖచ్చితంగా వద్దంటే వద్దు అని చెప్తుంటే ఇంకేమి చేస్తాము? పోనీ ఇక్కడవారినే వేరే ఇంకెవరినన్నా చూద్దాములే'' అంది నిరుత్సాహంగా రాజేశ్వరి. ఆశలన్నీ కూలిపోయి ఒక్కసారి తన శక్తినంతా ఎవరో లాగేసినట్లు ఫీలయింది.

''మీరేమీ చూడక్కరలేదు. అసలు నేనేమీచిన్న పిల్లనా? నా మంచి ఏదో నాకు తెలియదా? నా జీవితానికి సంబంధించిన నిర్ణయాలు మీరు చేయాల నుకుంటున్నారు ఎందుకు?'' సూటిగా ప్రశ్నించింది నవ్య.

''నవ్యా! ఇలా మాట్లాడుతున్నావేమిటి? తల తిరుగుతోందా? కని పెంచి విద్యాబుద్ధులు చెప్పించిన తల్లిదండ్రులు పిల్ల మంచి కోరి తగిన వరుడిని తీసుకురావాలని అనుకోవటం తప్పా?'' కోపంగా అడిగింది రాజేశ్వరి.

''వ్యక్తులయిన పిల్లలను ఇంకా చిన్న పిల్లలుగా ట్రీట్ చేయటం తప్పే! ఎవరి జీవిత నిర్ణయాలను వారికి వదలకుండా మీ అదుపులోనే వుంచుకోవాలని అనుకోవటం తప్పే! ముక్కూ మొహం తెలియని ఒక అపరిచితునితో జీవితం గడపమని శాసించటం తప్పే!'' నవ్య కూడా కోపంగానే సమాధానం చెప్పింది.

''శాసించటం ఏమిటి? సరైన వ్యక్తిని వెదికి, మీకు పరిచయం చేసి చివరి నిర్ణయాన్ని మీపైనే వదిలేయాలని అనుకోవటంలో తప్పేమిటి? అసలు ఏమిటి నీ వుద్దేశం? మేమేదో నీ కిష్టంలేని పెళ్ళి చేసుకోమని బలవంతం చేస్తున్నట్లు, మీ ఇష్టాఇష్టాలు పట్టించుకోకుండా, మీ కోరికలను అణిచేస్తూ మా పెత్తనం చలాయించటానికి ప్రయత్నిస్తున్నట్లు అలా మాట్లాడుతున్నావేమిటి?'' తల్లిగా గద్దించి అడిగింది రాజేశ్వరి.

''అమ్మా! మీరు మా మంచి కోరేవారే! కాదనటం లేదు. కానీ రోజులు మారాయి. ఇంకా మీ రోజుల్లో జరిగినట్లే మీరు కుదిర్చిన వారినే చేసుకోవాలని ఎందుకు ఆశిస్తున్నారు? చదువుకుని, వ్యక్తిత్వం సమకూర్చుకున్న మేము మాకు కావలసిన వారిని, మా అభిరుచులకు తగ్గవారిని మేమే ఎన్నుకోలేమా?'' తల్లి గట్టిగా నిలదీసేసరికి కొంచెం బెదిరి నెమ్మదిగా అడిగింది నవ్య.

''ఎన్నుకోండి. వద్దని ఎవరన్నారు? కానీ తగినవారిని మాత్రమే ఎన్నుకోండి. ఆవేశంలో అనుభవ రహితంగా తప్పు

నిర్ణయాలు తీసుకుని బాధపడకండి. మీకు ఈ విషయంలో సహాయం చెయ్యాలనే అన్ని విషయాలూ ముందు మేము ఆలోచించి, ఆపైన సరైన వ్యక్తులను మీకు పరిచయం చేస్తాము అని అంటున్నాను. ఇదంతా మీ మంచి, సుఖం కోసమే! '' అంది రాజేశ్వరి సహనంగా.

''నా మంచి నాకు తెలుసు. మీరెవరినీ పరిచయం చేయనక్కరలేదు. నా క్లాసుమేట్ వాళ్ళబ్రదర్ టోనీని చేసుకోవాలని నేను ఇదివరకే నిర్ణయించుకున్నాను'' అంది నవ్యస్పష్టంగా. ఆ తర్వాత ''అమ్మయ్య, చెప్పేసాను ఎలాగైతేనేం'' అనుకుంది భారం తీరిన మనసుతో.

రాజేశ్వరికి ఒక్కసారి పిడుగు పట్టు అనిపించింది. మతిపోయి, కళ్ళు బైర్లు కమ్మి, కాలం స్తంభించినట్లు అనిపించింది. తను ఏదైతే జరగకూడదని కోరుకుంటోందో, తను ఏదైతే జరుగుతుందేమో అని భయపడుతూందో చివరికి అదే జరిగింది.

''టోనీనా? అంటే --- అంటే అమెరికనా?'' అని అడగలేక అడగలేక అడిగింది. తన గొంతు తనకే వినిపించనంత అస్పష్టంగా అంది.

''అవును. అమెరికనే! ఇండియను కాదు.'' చాలా తేల్గ్గా అంది నవ్య.

''నవ్యా! ఇండియాలో పుట్టి పెరిగిన వాడిని చేసుకుంటేనే సమస్యలు వచ్చే అవకాశం వుందన్నావు. మరి ఇండియనువైన నువ్వు ఒక అమెరికన్నుని చేసుకుంటే సమస్యలు రావా?'' కొంచెం వెటకారంగా అడిగింది రాజేశ్వరి.

''అక్కడే నువ్వు పొరపడుతున్నావు? నేను చూడటానికి రూపంలో ఇండియను లాగా వున్నాను కానీ బేసిక్‌గా నేను అమెరికనునే! ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. బయట నేను చూస్తున్న వాతావరణం అంతా అమెరికనే! కలిసి తిరుగుతున్న స్నేహితులందరూ అమెరికన్సే! నా ఆలోచనా విధానం, నా ఐడియాలుఅన్నీ అమెరికనే. ఇంక నేను ఇండియనుని ఎలా అవుతాను?''తెలివిగా అడిగింది నవ్య.

''అంతేనా? బయట అమెరికను సొసైటీలో తిరగుతున్నంత మాత్రాన మనంకూడా అమెరికన్సు అయిపోయామా? ఇంట్లో మన వాతావరణం మన భాష మన పద్ధతులు మన కల్చరు అంటూ ఏవీ లేవా? ఇవేవీ నీకేమీ కావా?'' అని అడిగింది బాధగా రాజేశ్వరి.

''ఏ భాష ఏ పద్ధతుల గురించమ్మా నువ్వు మాట్లాడుతున్నావు? నువ్వు, నాన్న తెలుగులో మాట్లాడుకుంటారు. కానీ నేనెప్పుడూ తెలుగులో మాట్లాడను. ఎందుకంటే నాకు తెలుగు అర్థం అవుతుందే తప్ప మాట్లాడడం రాదు. నా మాతృభాష ఇంగ్లీషనే అనుకుంటాను. నేను మీతోనే తెలుగులో మాట్లాడలేనప్పుడు ఇంక నామొగుడుతో వేరే భాషలో మాట్లాడితే వచ్చే భాషాపచారం ఏముంది? తెలుగులోనే మాట్లాడి తీరాలని, మాతృభాషలో కనీసం మాట్లాడటం అన్నా తెలియకపోవటం సిగ్గు పడాల్సిన విషయమని మీరెప్పుడూ చెప్పలేదు.''

నవ్య ఇలా సూటిగా అడుగుతూంటే సిగ్గు పడాలిసిన వంతు రాజేశ్వరిదయింది. నిజమే! నవ్యకి తెలుగు రాకపోవటానికి తల్లి దండ్రులుగా తమదే తప్పు. చిన్నప్పుడు ఇంటో ఇంగ్లీషు అలవాటు కాకపోతే బయట ఇంటరాక్షను కష్టం అవుతుందని ఇంగ్లీషులోనే మాట్లాడేవారు. ఆ తర్వాత తాము నవ్యతో తెలుగులో మాట్లాడటం మొదలుపెట్టినా నవ్యకూడా తెలుగులోనే సమాధానం చెప్పాలని ఎప్పుడూ ఇన్సిస్ట్ చెయ్యలేదు. అప్పుడప్పుడు ఇండియాకి విజిట్‌కి వెళ్ళినప్పుడు అక్కడ వారందరూ నవ్య ఇంగ్లీషుని, యాక్సెంటుని మెచ్చుకుంటూంటే గర్వపడింది, మురిసిపోయింది. కానీ తేనెలూరే మధురమైన ఈ తెలుగు తమ కుటుంబంలో ఇంక తమిద్దరితోనే అంతం అవబోతోందన్న చేదు నిజాన్ని తను అప్పుడు గ్రహించలేకపోయింది. అదీగాక ఇప్పుడు ఈ బాధ కూడా ఒక పెద్ద ఇష్యూ అవుతుందని ఎప్పుడు పూహించలేకపోయింది. నిజమే! భాషాపరంగా ఆలోచిస్తే నవ్య అమెరికనునే కాదు, ఇండియనుని చేసుకున్నా వాళ్ళతో తెలుగులో మాట్లాడలేదు. ఎందుకంటే ఆమెకి ఇంగ్లీషు ఒక్కటే వచ్చు. అసలయినా ఈ భాష ప్రసక్తి తీసుకురావటం తనదే తప్పు.

''పోనీలే, భాష సంగతి వదిలేద్దాం. మిగిలిన విషయాల మాట ఏమిటి? ఆహారం, మతం, మన పూజలు వీటన్నిటి మాట ఏమిటి? ఎప్పుడో ఒక్కసారి జరిగే విషయం కాదు. అనుదినం, అనుక్షణం మనిషిని నీడలాగ వెంటాడే విషయాలు ఇవి'' అంది రాజేశ్వరి.

''ఆహారం సంగతయితే నాగురించి నీకు తెలుసు. నాకు ఇండియన్ ఫుడ్ మాత్రమే కావాలన్న పట్టింపు ఎప్పుడు లేదు. అసలు ఆ కారాలు, మసాలాలు నాకు పడవుకూడా! చిన్నప్పటినుండి నాకోసం నువ్వు విడిగా, చప్పగా వండేదానివి. పాస్టా, స్పాగెటీ లాంటివి కూడా చేసేదానివి. ఇప్పటికీ ఎక్కువగా అవే తింటాను నేను. బయట తినకూడదని కూడా నియమం ఏమీ లేదు నాకు. అసలు నువ్వే అప్పుడప్పుడు బయటికి తీసికెళ్ళి తినిపించేవానివి. హెల్త్ రీజన్స్ వలన వెజిటేరియన్ ఫుడ్ మాత్రమే తినాలని అనుకున్నా అమెరికన్ ఫుడ్స్‌లో కూడా బోలెడన్ని వెజిటేరియన్ ఫుడ్స్ ఉన్నాయి. అంతగా నాకు పూరీలు, జంతికలు లాంటివి తినాలని అనిపిస్తే అవి చేయటం నేర్చుకుంటాను. లేదా బయట ఇండియన్ రెస్టారెంట్స్‌లో తింటాను. ఇంక రెలిజియన్ అన్నావా? నేను మన పూజలు అవీ ఎక్కువగా ఎప్పుడూ చేయలేదు. ఏ ప్రొసీజర్ ఎందుకు చేస్తున్నామో, ఏ మంత్రం అర్థం

ఏమిటో తెలియకుండా గంటల తరబడి ఆ పూజలు చెయటం వలన లాభం ఏమిటో నాకు తెలియదు. పేర్లు వేరయినా దేవుడనేవాడు ఒక్కడే అని మీరే అన్నారు. ఇప్పుడు నేను వేరే మతస్థుడిని చేసుకుంటే తప్పేమిటి? టోనీ నన్నెప్పుడూ టెంపుల్‌కి వెళ్ళద్దని కానీ, చర్చికే వెళ్ళి తీరాలని కానీ ఏవిధమైన కట్టడి చేయడు. ఎవరికి ఇష్టమైన దేవుళ్ళను వాళ్ళు పూజిస్తాం. ఎవరికి ఇష్టమైన పూజాస్థానానికి వాళ్ళు వెడతాం.'' సూటిగా తల్లి కళ్ళలోకి చూస్తూ ధీమాగా అంది నవ్య.

రాజేశ్వరి ఒక్కసారి ప్రాణపడిపోయింది. అన్ని విషయాలు ఆలోచించుకుని, అన్నింటికి సిద్ధంగానే వుందన్నమాట అనుకుంది. ఎలాగో గొంతు పెగుల్చుకుని, ''నువ్వు ఏది పెట్టినా తినకుండా మారాం చేస్తూంటే నీ ప్రాణం నిలపటానికి కనీసం ఏదో ఒకటి నీ నోట్లోకి వెళితేనే చాలని నీ కోసం రకరకాల అమెరికన్ వంటలు ట్రై చేసాను. మిగతా పిల్లలతోపాటు నేనుకూడా బయట తింటానని నువ్వు పేచీలు పెడితే అందరిలో నిన్ను చిన్నబుచ్చటం యిష్టంలేక నీ సరదా తీర్చటంకోసం సరే అన్నాను. అలా నీకు అమెరికను ఫుడ్ అలవాటయింది. అది నా తప్పన్నమాట. అందరు దేవుళ్ళూ అన్ని మతాలూ ఒకటే అని నేనంటే దానర్థం నిన్ను వేరే మతస్థుడిని, అమెరికనుని కట్టుకోమనా?'' అని అడిగింది కోపంగా. కోపం వలన తనకు తెలియకుండానే గొంతు పెద్దయింది రాజేశ్వరికి.

''కాకపోవచ్చు. కానీ ఆహారం, మతం వలన మాత్రం మామధ్య కలతలేవీ రావంటున్నాను'' అంది నవ్య నమ్మకం ధ్వనిస్తున్న గొంతుతో. రాజేశ్వరి ఒక్క నిముషంపాటు ఆలోచనలో పడింది.

''గుడికి రాను, చదువుకోవాలి అంటే సరే అన్నాను. వాళ్ళింట్లో , వీళ్ళింట్లో పూజలంటూ నన్ను తిప్పకు, నాకు లైబ్రరీలో పనుందనో, ఏదో ప్రోజెక్టు వర్క్ వుందనో అంటే దానికి కూడా సరే నన్నాను. కానీ మనదేవుళ్ళగురించి, మనమంత్రాలు పూజలు, పూజావిధానాలగురించి ఇది ఇంత తలతిక్కగా ఆలోచిస్తోందని తనకేంతెలుసు? అజ్ఞానంవలన అర్థం కాకపోయి నంత మాత్రాన మన శాస్త్రాలని, వేదాలని విమర్శించేంత ఘనురాలయిందా?'' కోపంతో మనసులోనే తిట్టుకుంది కూతురుని. మళ్ళీ తనకు తనే సద్ది చెప్పుకుంది. ''కోపంతో పనులు కావు. సహనంగా ఎలాగో ఒప్పించాలి'' అని నిర్ణయించుకుంది.

''నవ్యా! బయటకు కనిపించే ఈ విషయాలు మాత్రమేకాదు. ఇంకామనం ఇప్పుడు వూహించలేని ఎన్నో విషయాలు జీవితంలో ఎదురవుతాయి. వాటన్నిటినీ ఎలా ఎదుర్కొంటావు? కులగోత్రాలు, మతాల పట్టింపు మిగతా విషయాలలో వున్నా లేకపోయినా పెళ్ళిళ్ళపుడు మాత్రం అవన్నీ చూస్తారు. ఎందుకు? వధూవరుల బేగ్రౌండ్‌లో తేడాలు ఎంత తక్కువగా ఉంటే వారిద్దరి మధ్య కలతలు, పోట్లాటలు రావటానికి అంత తక్కువ అవకాశం ఉంటుందని. తరతరాల ఫామిలీ బేగ్రౌండ్స్ చూస్తారు. ఎందుకు? మానసికమైన, శారీరకమైన రుగ్మతలు వారసత్వం ద్వారా సంక్రమించే ప్రమాదం ఉందని. ఇలా ఈ విషయాలన్నిటిలోనూ మనకు తెలియని ఎంతో మంచి వుంది. అసలు ఇండియన్సులోనే కులాలు, ప్రాంతాలు వేరైనకొద్దీ తేడాలుకూడా ఎక్కువవుతాయి కదా! మరి అలాంటిది అమెరికన్సు అంటే అంతా తేడానే కదా! వాళ్ళ ఫామిలీ సిస్టము, వాళ్ళ కల్చరు అంతా మనలాగ వుండవుకదా! కట్టు బొట్టు దుస్తుల దగ్గరనుండీ అన్ని సాంప్రదాయాలు వేరు కదా! ఆలోచించు నువ్వుకూడా''. కోపాన్ని మనసులోనే అణచిపెట్టి శాంతంగానే కూతురుకి నచ్చచెప్పాలని ప్రయత్నించింది రాజేశ్వరి.

నవ్యకూడా ఏమీ వూరుకోలేదు. ''అమ్మా! అవన్నీ పాతబడిన అభిప్రాయాలు. ఈరోజులకి సరిపోయే విషయాలు కావు. మన వస్త్రధారణ ఎప్పుడూ మనంవుండే ప్రదేశాన్నిబట్టి, అక్కడి వాతావరణాన్ని బట్టి వుంటుంది. ఇంతగా చెప్తున్న నువ్వుకూడా డ్రెస్సులు, స్కర్టులు కట్టుకుని ఆఫీసుకి వెళ్తావుకాని చీరకట్టుకుని, బొట్టుపెట్టుకుని వెళ్ళవు కదా! కులాలు, మతాల పట్టింపేమిటమ్మా సముద్రాలు, దేశాలు దాటివస్తూంటే? ఇంక వారసత్వం సంగతికొస్తే ఫామిలీ బేగ్రౌండ్స్ ని అంతగా త్రవ్వితే ఏదో ఒక జబ్బు బయట పడక మానదు. ఎందుకంటే మనిషన్న తర్వాత రోగానికి అతీతులుగా ఎవరూ ఉండరు. అలా అని ఇంక వాళ్ళని పెళ్ళిళ్ళు చేసుకోవటమే మానేస్తారా? అదీకాక వారసత్వం ద్వారా చెడువచ్చే ప్రమాదం ఉన్నపుడు అందం తెలివి టేలెంట్సు లాంటి మంచి గుణాలు వచ్చే సదవకాశం కూడా వుంది కదా! అసలు ఆమాటకొస్తే మేనరికాలు, దగ్గర సంబంధీకులవారు కాకుండా వేరు వేరు రేసులకి సంబంధించినవారు పెళ్ళి చే సుకుంటే వారికి చాలా అందమైన తెలివైన పిల్లలు పుట్టే అవకాశం వుందని సైన్స్ ఆఫ్ జెనిటిక్స్ చెపుతోంది.'' అంది నవ్య చాలా తెలివిగా.

రాజేశ్వరికి ఏం అనాలో తెలీలేదు. నవ్య చెప్పే మాటల్లో కనీసం కొంతైనా నిజం లేక పోలేదు. తల్లి మౌనం వహించటం చూసి నవ్యే మళ్ళీ మాట్లాడడం మొదలు పెట్టింది. '' ఫామిలీ గురించి ఆలోచించాలంటే టోనీ వాళ్ళ ఫామిలీకూడా చాలా మంచిదమ్మా. వాళ్ళ పేరెంట్సు చాలా మంచి వాళ్ళు. రీసెంటుగా వాళ్ళ థర్టీయెత్ వెడింగ్ యానివర్సరీ జరుపుకున్నారు. అమెరికను ఫామిలీస్ అన్నీ అన్‌స్టెబుల్‌గా వుండవు. ఆమాటకొస్తే మనలో మాత్రం భార్యా భర్తల మధ్య మనస్పర్థలు, పోట్లాటలు వుండవా? కొట్టుకుంటూ తిట్టుకుంటూ కలిసి హిపోక్రిటికల్ లైఫ్ గడిపే కంటే

ధైర్యంగా డివోర్స్ తీసుకుని మళ్ళీ ఇంకో క్రొత్త జీవితం ఆరంభించటానికి సిద్ధమవటం బెటర్ కదూ?''

నవ్య మాటలను మధ్యలోనే ఆపేస్తూ అంది రాజేశ్వరి, ''అవునవును. చిన్న చిన్న విషయాలకి విడిపోయి ఇంకొకరిని చేసుకుని, మళ్ళీ వాళ్ళతో కూడా పడనందువలన మళ్ళీ విడిపోయి, మళ్ళీ ఇంకొకరిని కట్టుకుని - ఇలా జీవితాంతం జీవిత భాగస్వాములని మార్చటం, వెదుక్కోటంలోనే బ్రతుకంతా గడిపేయటం చాలా మంచిది మరి'' రాజేశ్వరి గొంతులోని ఎగతాళి నవ్య గమనించకపోలేదు.

''బొమ్మ, బొరుసు ప్రతి విషయానికి వుంటాయి. కొన్ని విషయాలలో కొంతమంది

ఎడ్వాంటేజ్ తీసుకున్నంతమాత్రాన ఇంక అందరూ అలాంటివారే అనుకుంటే ఎలాగ? '' అంది. లేచి తల్లి పక్కన కూర్చుంటూ మళ్ళీ తనే అంది, ''అమ్మా! మనం తరుచుగా ఇండియాకి ఎప్పుడు వెళ్ళలేదు. వెళ్ళిన ఆ కొద్దిసార్లు కూడా నేను ఇండియాలో ఎక్కువ రోజులు ఎప్పుడూ లేను. అక్కడి అపరిశుభ్రత, ఆ దుమ్ము, ఆ జనాభా - ఇవేవీ నాకు నచ్చవు. నా వంటికి అస్సలు పడవు. నువ్వింతగా అనే ఆ ఇండియన్ కల్చర్ గురించి నాకంతగా తెలియదు. నువ్వుకూడా నాకెప్పుడూ విడమర్చి వివరంగా చెప్పలేదు. అసలు నువ్వు నాతో ఎక్కువ కాలంగడిపింది ఎక్కడ? స్నేహితులని, పార్టీలని, పిక్నికులని నీకోసం ఏర్పరచుకున్న జీవితం నీకుంది. నాన్న ఎప్పుడు బిజినెస్ అంటూ అసలు వూళ్ళోనే ఉండరు. వూళ్ళో వున్నా ఇంట్లో వుండరు. మీ ఇద్దరికీ నాతో గడపటానికి టైములేదు. పోనీ నాకు తెలిసిన కొద్దిపాటి వివరాలగురించి ఆలోచిస్తేకూడా మన ఇంట్లో మరీ అంత స్ట్రిక్ట్‌గా ఇండియన్ కల్చరల్ నియమాలని పాటిస్తున్నట్లు, ఆ వాల్యూస్‌ని అంతగా నమ్ముతున్నట్లు నాకెప్పుడూ అనిపించలేదు. బుజాలదాకా జుట్టు కత్తిరించుకోవటం మన కల్చరా? పదిమంది కలిసినపుడు ఏదో ఒక వంకన హాట్ డ్రింక్స్ తాగటం మన కల్చరా? పార్టీలలో ఆడా మగ కలిసి వెస్టర్న్ డాన్స్‌లు చెయ్యటం మన కల్చరా? దేవుడు, భక్తి అంటూ పూజలు చేసేసి ఆ సన్నాహాల సందడి ఇంకా తగ్గక మునుపే పేకాట, తాగుడు లాంటివి కానివ్వటం మంచి పని లాగా మీఅందరికీ అనిపిస్తోందా? చిన్నప్పటి నుండీ గమనిస్తున్నాను. పార్టీలంటూ మీ పెద్దవాళ్ళందరూ కలిసి సినిమాలు చూడటం, పూల్, పేకటాలు లాంటివి ఆడుకోవడం, ఆ తర్వాత సరదాగా అందరూ కలిసి డాన్స్‌లు చెయ్యటం, మా పిల్లల గురించి పట్టించుకునేవారు వుండేవారే కాదు. చిన్నప్పుడు ఆటలమీద ధ్యాసవున్నా వయసు పెరిగి జ్ఞానం వస్తున్న కొద్దీ ఈ పార్టీలంటే చికాకు పెరిగింది మా అందరి మనసుల్లో. మీ రందరూ అంతగా చెప్పే ఆ ఇండియన్ వాల్యూస్ కేవలం మాటల వరకేనా? వాటిని చేతలలో చూపించి మా అందరికీ మార్గదర్శకత్వం వహించాల్సిన బాధ్యత పెద్దవారిగా మీకు లేదా? ఈ బూటకపు కల్చరు గురించేనా అమ్మా నువ్వింతగా ఆలోచిస్తున్నావు? అటో ఇటో తేల్చుకోలేని ఈ అబద్ధపు కల్చరు తెరల్లోంచి నేను బయటకు రావాలని అనుకోవటం నీకు ఇప్పుడు తప్పుగా అనిపిస్తోందేమో! కానీ శాంతంగా ఆలోచిస్తే నా మాటల్లోని నిజం నీకే బోధపడుతుంది. మీకేమో మీ సుఖాలకి, జల్సాలకి, మీకు నచ్చిన విషయాలలో అమెరికను పద్ధతులు పనికొస్తాయి. కానీ మీ పిల్లల పెళ్ళిళ్ళ విషయం వచ్చే సరికి మాత్రం మీరు చెప్పిన వారిని, మీ కిష్టమైన రీతిలో, ఇండియన్స్‌ని మాత్రమే చేసుకోవాలని ఆశిస్తారు. ఈ డబుల్ స్టాండర్డ్ ఎంతవరకు సమంజసమైనది అని మీరు కొంచెంకూడా ఆలోచించటంలేదు. అసలు మాటకొస్తే మన అంతర్యాన్ని అర్థంచేసుకుని, మనకు జీవితంలో నిజమైన తోడునీడగా నిలిచే జీవిత భాగస్వామి దొరకాలే కానీ వాళ్ళు ఇండియన్ అయినా, అమెరికన్ అయినా తేడా ఏముంది?'' తను చెప్పదలుచుకున్నదంతా స్పష్టంగా చెప్పేసింది నవ్య. అడగ దలుచుకున్నది నిర్మొహమాటంగా అడిగేసింది కూడా.

ఇప్పుడు ఆలోచించటం రాజేశ్వరి వంతయింది. నవ్యమాటలు కొరడా దెబ్బలకన్నా ఎక్కువ బలంగా గుండెలను తాకాయి రాజేశ్వరికి. తాము తరుచుగా ఇండియా వెళ్ళక పోవటానికి తగిన కారణం వుంది. తనకి అక్కడ అత్తమామలు ఆరళ్ళు పెట్టేవారు. వుండాలని వెళ్ళినఆ కొద్ది రోజులలోనే రకరకాల ఆంక్షలతో తన స్వేచ్ఛని బంధించాలని చూసేవారు. తన పుట్టింటికి వెళ్ళనిచ్చేవారు కాదు. వీటన్నిటికి తోడుగా వెళ్ళిన ప్రతిసారి నవ్య జబ్బు పడేది. బాత్‌రూమ్ దగ్గరనుండి ప్రతీదానికి , ఏ ప్రదేశమూ క్లీన్‌గా లేదని ఒకటే పేచీలు పెట్టి విసిగించేది. అందుకే తనకి ఇండియా ట్రిప్‌లో ఇంటరెస్ట్ పోయింది. ముఖ్యంగా తన తల్లిదండ్రులు పోయాక తనకు ఇండియా వెళ్ళాలన్న ధ్యాస పూర్తిగా పోయింది. కానీ అదంతా నవ్య కెలా అర్థం అవుతుంది? ఆమెకి అర్థం అయేలా చెప్పగలిగే చాకచక్యం తనకు వుందా? ఇండియాలో ఉమ్మడి కుటుంబంలో అత్తగారింట్లో అనేక నియమాలలో బందీలాగ జీవితం గడిపిన తనకి ఇక్కడికి వచ్చిన కొత్తల్లో పంజరంలో నుండి బయట పడ్డ పక్షిలా ఈ స్వేచ్ఛ ఎంతో హాయి నిచ్చింది. పార్టీలు, పిక్నికులంటూ స్నేహితులతో ఎక్కువకాలం గడపటం మొదలెట్టింది. తన ఇష్టాఇష్టాలకు భర్త ఎప్పుడూ అడ్డు చెప్పలేదు. ఆ జీవితం తనకి ఎప్పుడూ మొనోటనస్‌గా అనిపించలేదు. అందుకే ఆ స్వేచ్ఛ, సుఖాలలో నవ్యను అశ్రద్ధ చేస్తున్నానన్న పొరపాటుని కూడా తను గుర్తించలేక పోయింది. ఫాషన్‌బుల్‌గా, అందంగా కనిపించాలన్న తాపత్రయంలో జుట్టు కత్తిరించుకుంది. పాతచింతకాయ పచ్చడిలాగ

వుండకుండా మోడరన్‌గా వుండాలన్న ప్రయత్నంలో పార్టీలలో మైనులు తాగటం, అందరితో కలిసి డాన్సు చేయుటం మొదలెట్టింది. కానీ భర్త ఎప్పుడూ తన వెంటవుండేవాడు. తన ప్రవర్తనని భర్తగానీ, స్నేహితులు గానీ వంకపెట్టలేదు. అసలు ఏదన్నా తప్పుచేస్తున్నా నేమో అన్న అనుమానం కానీ, సంకోచం కాని తనకి ఎన్నడూ కలగలేదు. కానీ ఈ హడావిడిలో మునిగిపోయి నవ్య గురించి పూర్తిగా మరచిపోయింది. ఈ కొత్త జీవితపు జిలుగులతో తన కళ్ళూ పూర్తిగా మూసుకుపోయాయి. నవ్యకు క్వాలిటీ టైము ఇవ్వలేక పోయింది. తన కాలక్షేపం, సుఖాలు చూసుకుందే తప్ప తన ప్రవర్తన నవ్య మనసుమీద ఎలాటి ప్రభావాన్ని చూపిస్తోంది అన్న ధ్యాస తన కసలు లేకపోయింది. అందంగా కనిపించాలని అనుకోవటం, దానికోసం కృషి చేయుటంలో తప్పు లేక పోయినా తనుచెప్పే కల్చరల్ స్టాండర్డ్సకి విరుద్ధంగా తను ప్రవర్తిస్తూ దానికి వ్యతిరేకంగా నవ్య వుండాలని కోరుకోవటంలో చేస్తున్న తన తప్పును గుర్తించలేక పోయింది. తన మాటల వలనకానీ, చేతల వలన కానీ నవ్య మనసులో ఎటువంటి గౌరవమూ తను పొందలేక పోయింది. ఆఖరికి తాము సరదాగా ఆడుకునే పేకాటనికూడా నవ్య అసహ్యించు కుంటూంటే తనకి కొంచెం కూడా తెలియలేదు. కానీ ఇప్పుడవన్నీ అనుకుని ఏంలాభం? గడచిపోయిన కాలాన్ని వెనక్కి రప్పించగలదా? జరిగిపోయిన నవ్య బాల్యాన్ని తిరిగి తెచ్చి ఇవ్వగలదా? తల్లిదండ్రుల ప్రవర్తనని బట్టి పిల్లల మనసులో ఒకరకమైన అభిప్రాయం ఏర్పడ్డ తర్వాత దానికి విరుద్ధంగా వుండమంటే వాళ్ళు ఒప్పుకుంటారా? ఇప్పుడు ఏంచేస్తే నవ్య మనసులోంచి ఈ భావాలన్నీ తొలగిపోతాయి? ఈ దేశానికి వచ్చిన తర్వాత మనకి అనువైన ఇక్కడి పద్ధతులను స్వీకరించటంలోనూ మనకి నచ్చిన ఇక్కడి సుఖాలను అనుభవించా లనుకోవటంలోనూ తప్పు లేదు. కానీ ఆ సుఖాల మత్తులో మైమరచి, సంసారాన్ని, పిల్లలని అశ్రద్ధ చేయుటం తప్పు. ఆ తప్పే చేసింది తను. ఇప్పుడు ఆ తప్పును ఎలా సవరించుకోవాలి? లేక ఇప్పటికే జరగవల్సిన ఆలస్యం అంతా జరిగిపోయిందా? అసలు ఇలాంటి చిక్కులు వస్తాయని తను ఏమాత్రం వూహించకలిగినా తను ఆనాడు అలా ప్రవర్తించేది కాదు. చిన్నప్పటినుండి తమ ప్రవర్తన ఒక రకమైన సందేశాన్ని అందించి ఇప్పుడు ఇంకో తీరున వుండమంటే పెళ్ళీడు కొచ్చిన పిల్ల వింటుందా? ఇప్పుడు ఈ చిక్కుముడి నెలా విప్పాలి? ఈ సమస్యను ఎలా పరిష్కరించాలి? పోనీ ఇది ఒక సమస్య కాదు అనుకుని, నిజాన్ని ఎంత చేదుగా వున్నా ఒప్పుకుని జరగబోయేదాన్ని మౌనంగా అంగీకరించ గలిగే మనోబలాన్ని కనీసం తనకి ఆ దేవుడు ఇస్తే బాగుండును.

ఈ రోజుల్లో అందులోనూ ఈ దేశంలో పిల్లల్ని పెంచటం కత్తిమీద సాము వంటిది సుమా!

ఇలా పలురకాలుగా ఆలోచిస్తూ భర్త రాకకోసం కలత చెందిన మనసుతో, అశాంతిగా ఎదురుచూడ సాగింది రాజేశ్వరి.

## COMMUNITY NEWS

**Name Correction**: In the Sankranthi competitions, in the Passage Reading the 1st Prize winner (5-10 yrs) was Prasanthi Kopparapu and in the Poem Recitation, the 2nd Prize winner (11-17 yrs) was Praveen Kopparapu. We apologize for spelling their names wrong.

**Winners of the Trimurthy Day Poster Competitions**

This year we conducted Poster competitions on the famous classical musicians at the Trimurthy Day celebrations (March 19, 2005). There were several entries in Age groups 8-12 and 13-18 year kids and all of them were excellent. It was a difficult task for the judges to pick the prize winners. The competitions were impartial, fair and were judged by 3 independent judges. Thanks to all the judges and other volunteers for a wonderful job. The winners were awarded Cash Prizes. The prizes were sponsored by Manu and Das Tadepalli.

***Prize Winners***:

**8-12 yrs-** 1st Prize: Varsha Subramaniyam
2nd Prize: Bhargavi Ganesh,
3rd Prize: Aashritha Marepalli

**13-18 yrs-** 1st Prize: Nikhil Suresh Kumar,
2nd Prize: Smita Krishnan,
3rd Prize: Kapila Marepalli.

TFAS congratulates Sunita Kanumury, the TFAS secretary who got elected as a trustee (3-year term) to Board of Trustees of American Association of Physicians from India (APPI) National Organization. TFAS also extends congratulations to the TFAS members Damodar Gedala who got elected as Vice President for TANA North Eastern Region, Harnath Doddapaneni as Joint Secretary of TANA, and Janaki Rao as Trustee for TANA Board of Trustees.

**Trio of Awards & Honors for Rathna Kumar** a TFAS member. For her 30 years of service to classical arts, Houston based dancer and choreographer Rathna Kumar was honored this year at the 28th Thyagaraja Aradhana Festival in Cleveland, with the title of "Nrithya Seva Mani", traditionally presented by the Bhairavi Indian Fine Arts Society on this occasion. Rathna is the second Indian dancer in the US to receive this honor. On April 8, Rathna will receive an Honorary Doctorate degree from the Telugu University in Hyderabad, and on May 20, she will receive an award in the Performing Arts category from the Asian Pacific American Heritage Society in Houston, and former President, George W. Bush, Sr., will be receiving the first Asian Pacific American Heritage Award. Earlier this year, the Vice Chancellor and Registrar of the Telugu University, Hyderabad, named Rathna as the Chairman, Board of Studies, USA, for on-line courses in Kuchipudi, a first of its kind in North America.

# అమెరికా ఇల్లాలి ముచ్చట్లు - మట్టిబొమ్మ

- శ్యామలా దేవి దశిక, North Brunswick, NJ

మిమ్మల్ని ఓ ప్రశ్న అడిగాను గుర్తుందా? పల్లెటూరి పిల్లను ఎందుకు పెళ్ళి చేసుకున్నారో మీరు చెప్పకపోయినా నాకు తెలిసి పోయింది లేండి! మీతో నా పెళ్ళి కుదిరిందనగానే మా చుట్టాలేకాదు, మా వూళ్ళోవాళ్ళుకూడా ఆశ్చర్యపోయారు. మీకు తెలుసో లేదో! మద్రాసులో చదువుకొని బొంబాయిలో వుద్యోగం చేస్తున్న మీరు ఎక్కడో మారుమూల పల్లెటూరులో వున్న పిల్లను ఎందుకు చేసుకున్నారూ అని పెద్ద క్వశ్చన్ మార్క్. వాళ్ళకే ఏమిటి (లేండి) నాకు కూడా అదే డవుటు వచ్చింది. కానీ ఆడవుటు ఇక్కడకి వచ్చాక తీరిపోయిందిలేండి!

మా చిన్నతనంలో వర్షాకాలం వస్తే మా బడి మూసేసేవారు. హాయిగా పిల్లలందరం చెరువు గట్టుకెళ్ళి చేతులతో ఇంత మట్టిముద్దలు తెచ్చుకొని, పంచ చివరలో కూర్చొని అందరం ఇష్టంవచ్చినన్ని బొమ్మలు చేసుకొనేవాళ్ళం. మొదట్లో అవి మట్టిముద్దలుగా వున్నా మా చేతుల్లో పడగానే వాటికి చక్కటి ఆకారం వచ్చేది. వాటన్నింటితో రోజులు తరబడి ఆడుకునేవాళ్ళం. మా పెద్దన్నయ్య మా అందరికి గురువు. మేమందరం చిన్నచిన్న బొమ్మలు చేసుకొంటే, వాడు ఏనుగు అంబారి, కొండమీద హనుమంతుడు లాంటివి చేసేవాడు ! ఏమిటీ come to the point అంటున్నారా, అబ్బ వస్తాల్లేండి. మీకు అన్నింటికి తొందరే! నిదానంగా లైఫ్‌ని ఎంజాయ్ చెయ్యటం తెలియదుగదా. 40 ఏళ్ళు వెనక్కి వెళ్ళి చూసుకొంటే అప్పుడు నేనూ ఒక మట్టిముద్దనే. ఆముద్దను తెచ్చి ఇక్కడ పడేసారు.

మీకు గుర్తుందా? ఆ రోజుల్లో మీ స్నేహితులందరు ఎప్పుడుపడితే అప్పుడొచ్చేవారు మనింటికి. మీ స్నేహితుల పెళ్ళాలందరూ చదువుకున్నవాళ్ళే. వాళ్ళతో మాట్లాడాలంటే నాకు భయంగా వుండేది. మీ ఫ్రెండు రామారావు వైఫ్ ఆయనకంటే ఎక్కువ చదువుకుందని చెప్పుకునే వారు గుర్తుందా? చదువుకోడం అయితే చదువుకుందిగాని పాపం ఆవిడకు కాఫీ చెయ్యడం కూడా రాదు. ఆ పూర్‌మాన్ ను చూస్తే నాకు జాలేసేది. ఆయన మనింటికి ఎప్పుడు వచ్చినా ఫుడ్డుకు మొహం వాచినట్లు తినేవారు. నా పల్లెటూరి వంటను ఒకటే మెచ్చుకొనేవారు. మీ ఇంకో ఫ్రెండు శర్మ మీరందరు లివింగురూములో TVకి అతుక్కుపోయినా, ఆయనమాత్రం సిస్టర్ అంటూ నేను వంట చేస్తున్నంతసేపు కిచెన్‌లో కూర్చొని నాతో కబుర్లు చెప్పేవారు! ఆయనిది మా వైపే కృష్ణా జిల్లా. కానీ ఆయన వైఫ్ మాత్రం ఆ TV ముందు నుంచి కదిలేది కాదు. మగాళ్ళతో సమానంగా, ఫైట్స్ తో సహా అన్నీ చూసేది. గొంతెండి పోయినప్పుడల్లా తాగడానికి మొగుడి చేత తెప్పించుకొనేది.

శని, ఆదివారాలు వస్తే ఏదో వంకన పార్టీలు చేసుకునేవాళ్ళం. ఇప్పటికీ పార్టీ అనగానే మన రెడ్డిగారి భార్య గుర్తుకొస్తుంది నాకు! ఆ-విడ పెద్ద చదువులు చదవకపోయినా తన పుట్టింటి వాళ్ళు బాగా వున్నవాళ్ళని ఆవిడకు గర్వంగా వుండేది. ఎవ్వరితో కలిసేదికాదు. కానీ పార్టీఅంటే చాలు, పెళ్ళికి వాళ్ళవాళ్ళు చేయించిన నగలన్నీ వేసుకు వచ్చేది.

మీకు గుర్తుందో లేదో అందరం పార్టీల్లో కలుసుకొన్నప్పుడు సరదాగా గడిపినా, అప్పుడప్పుడు చిలికి చిలికి గాలివాన అయ్యేది. మీ ఇంకో ఫ్రెండు అదేనండీ సత్యన్నారాయణగారు ఆయన వైఫ్‌కి ముక్కుమీద వుండేది కోపం. ఆవిడ మాట నెగ్గకపోతే మొగుడని అన్నా చూడకుండా నలుగురిలో దులిపిపారేసేది. మామూలుగా ఆష్ భూష్ అంటూ ఎప్పుడూ ఇంగ్లీష్‌లో మాట్లాడే ఆవిడ కోపం వచ్చినప్పుడు మాత్రం మొగుడ్ని పచ్చి తెలుగులో చెడామడా వాయించేది! వాళ్ళందరిని శాంత పర్చడానికి తాతలు దిగి వచ్చేవారు.

అందుకే మీరు చెప్పకపోయినా అట్టే పెద్దగా చదువుకోని ఈ పల్లెటూరి అమ్మాయిని ఎందుకు చేసుకున్నారో తెలిసిపోయింది. ఈ సంగతి తెలియక మొదట్లో "పాపం" అని అనవసరంగా మీ మీద బోలెడు జాలి పడ్డాను!

## అమ్మ

ఒక రెప్ప మూత మాత్రమ్ములోనే
ప్రళయ సముద్రము కబళించి వేసె
దారుణముగా పిల్లలు తల్లిలేక
ఏడ్చుచుండగా నాకు తల్లి ఏల?
తల్లి ఎవరో తెలియని వయసునందు
పోయె, మా యమ్మ నన్ననాధుని జేసి.
మాతృ రూపులగు వారలను చూసి
తల్లి లేదన్న బాధను మరచి పోదు.
కమ్మగా వంటలు వండి నాకు
రుచులు చవులూర తినిపించగాను,
విజయ, సహధర్మచారిణిగ నుండ
అమ్మ లేదన్న యోచన లేదు నాకు.
పుత్ర, పౌత్రాభి వంశ వృద్ధి కాగ
చూసి, యానందింప, నా తల్లి లేదు
అకాల మృత్యుమరణమ్ము వల్ల
వచ్చె, నాకు "సునామీ" చిన్నతనములోనె.
ఎవరు పుట్టేరు, గిట్టేరు తెలియలేక,
బాధపడి లాభము ఏమి మనకు?
పుట్టు గిట్టులు సర్వాంతర్యామి చూడ
తల్లి లేదన్న చింత లేదు నాకు.
(అరవై ఏళ్ళ క్రిందట కాలం చేసిన మా అమ్మ
ఆబ్దికం ఈ సునామీ వారాల్లో యాదృచ్ఛికంగా
పడటం వల్ల కలిగిన స్పందనతో వ్రాసినది) -సన్యాసి

## Yes ... It is True, but Why?

**- Murty Bhavaraju**

(Please read the article in Telugu "*Idi Katha Kaadu*" in this issue if you have not done so before reading this note)

For those who cannot read Telugu, "*Idi Katha Kaadu*" means 'this is not a story.' The article starts with Pratima arriving in US with a baby about 30 years ago. Her husband, Raghav, received her at the airport, and since then the family led a very active social and cultural life. Their children got married and settled with their own children. Yes, so far this is not a story. This part has been common in many families.

Then suddenly Raghav died with no major illness. This sort of incident is not that common but it does unfortunately happen in some families. The variation can be sudden versus a death after a fight with a long term illness.

The next part of the article "*Idi Katha Kaadu*" motivated me to write this note. In the article, Pratima feels that society suddenly became silent. Friends who interacted with her family slowed down or stopped the interactions. The telephone, which used to ring constantly when Raghav was alive, stopped ringing. Pratima wonders about the change and cannot figure out the reasons. Unfortunately, I must agree that this part can be true, and it cannot be just the imagination of a lonely person.

I started thinking about the reasons for the change among the friends in their interaction with a person after the loss of his or her spouse. I cannot deny the fact because I may not be much different from 'these friends.' What can be the reasons? Can we blame our work, society, or the country that produces stress in our lives? Can we blame the laptop computer that makes us loyal to work in the evenings and weekends? Can we blame the social calendar that is filled with baby showers, *shashtipoorthis,* or similar events that fill our weekends?

Are some friends silent not due to such reasons but simply because they have a hesitation as to what to say or how to say it when they call or meet? Are they afraid to say a wrong thing? Or are they afraid of the sad feelings that would come back when they meet? Do they hesitate because there will not be the same fun as they had during the visits in the past when the spouse was around?

I am not a psychologist so I don't know the reason. But perhaps we do not need to know the reason as to why we do not feel the same way as when the spouse was around. We can simply treat the person without the spouse as an individual, visit when possible and talk routine matters that naturally come to mind. We can listen to the concerns and help the friend to face the challenge and adjust to the new life. We may not need to talk about the deceased person and if we do, it doesn't have to be sad and depressing dialogue.

I hope my words provoke some thoughts in your mind to act - someone out there may be waiting for your act of friendship.

## Proud to be an INDIAN

1. Who is the co-founder of Sun Microsystems?
2. Who is the creator of Pentium chip (needs no introduction as 90% of the today's computers run on it)?
3. Who is the third richest man on the world? (According to the latest report on Fortune Magazine)
4. Who is the founder and creator of Hotmail (Hotmail is world's No.1 web based email program)?
5. Who is the president of AT & T-Bell Labs (AT & T-Bell Labs is the creator of program languages such as C, C++, Unix to name a few)?
6. Who is the GM of Hewlett Packard?
7. Who is the new Microsoft Testing Director of Windows 2000, responsible to iron out all initial problems?
8. Who are the Chief Executives of CitiBank, Mckensey & Stanchart?

**(Answers on Page 30)**

### Quotes about India

We owe a lot to the Indians, who taught us how to count, without which no worthwhile scientific discovery could have been made. **- Albert Einstein**

India is the cradle of the human race, the birthplace of human speech, the mother of history, the grandmother of legend and the great grand mother of tradition.

**- Mark Twain**

If there is one place on the face of earth where all dreams of living men have found a home from the very earliest days when man began the dream of existence, it is India. **- French scholar Romain Rolland.**

India conquered and dominated China culturally for 20 centuries without ever having to send a single soldier across her border.

**- Hu Shih (Former Chinese ambassador to USA)**

**www.avkf.org/books**

ఇదొక తెలుగు పుస్తకాల ఉద్యానవనం

ఈ భాండాగారంలో సహస్రాధికంగా మీకు తెలుగు పుస్తకాలు లభిస్తాయి.
మన సంస్కృతి, సంప్రదాయం, సంగీతం, పురాణం, ఇతిహాసం, ఆధ్యాత్మికం, విమర్శ, కవిత్వం, కథ, నవల, నాటకం, జీవితచరిత్ర, యాత్రాచరిత్ర ... ఇలా ఏ వాఙ్మయ శాఖలోనైనా సరే విలువైన పుస్తకాలు, పది కాలాల పాటు నిలిచే పుస్తకాలు మీకు అందించాలన్నదే

**AVKF Book Link** ప్రయత్నం.

click here for details

# All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.
High Quality Personalized Care

**Hours by Appointment**
24 Plaza 9, Englishtown, NJ 07726
(732) 431-2622

Lakshmi Nandiwada M.D.,F.A.A.P
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

Prem A. Nandiwada M.D.,M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

# BRENTWOOD MORTGAGE, LLC

ROOSEVELT PLAZA
2 W NORTHFIELD ROAD, SUITE 204B
LIVINGSTON, NJ 07039

PH: (973) 597 0909 FAX: (973) 597 0880

Email:brentwoodmtg@att.net

**Contact:** Ranjit Barot

DEAL DIRECT WITH THE OWNER – NO LOAN OFFICERS INVOLVED

- PURCHASE & REFINANCE
- NO INCOME / NO ASSET PLANS
- WE DO H-1 VISA MORTGAGES
- NO "TEASER" RATES
- STRAIGHT ANSWERS TO ALL YOUR QUESTIONS
- NO HIDDEN CHARGES
- JUMBO & SUPER JUMBO LOANS
- WIDE VARIETY OF ADJUSTABLE RATE PROGRAMS

New Jersey Department of Banking Licensed Mortgage Broker

Member Livingston Area Chamber of Commerce

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

## RAJEEV K. UPADYA, DMD

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

## Srinivas S. Vasireddi, M.D, FACP

Diplomate American Board of Gastroenterology

Affiliated with Robert Wood Johnson University Hospital, JFK,
RBMC (Old Bridge) & Bayshore Hospital
Specialized in all Digestive System Disorders and offering the following
Non/minimally invasive tests on site: Capsule (Video – PIII) Endoscopy, Breath Tests for Ulcers,
Lactose Intolerance and Intestinal Bacterial Infections.

Convenient Hours Daily **M-F 1-7 PM** (Sorry No Saturdays)
**Tel: (732) 888-4800 Fax: (732) 888-4779**
**Web**: www.mydoctor.com/vasireddi

We participate in all Plans
**Serving Middlesex and Monmouth Counties:**
668 N. Beers Street, Ste 102, Holmdel, NJ, 07733 (Exit 117 of GSP)
Bridgeport Bldg, 205 Bridge Street, Metuchen, NJ 08840 (Exit 2A of 287)
**Reliable care from a name you can trust**



Ganges

Authentic Indian Cuisine



***Ganges Authentic Indian Cuisine***
***33 Princeton-Hightstown Road (Route 571)***
*Princeton Junction, NJ 08550*
***Tel: (609) 750-1550***
***www.gangesonline.com***

**Ganges Authentic Indian Cuisine** is located at 33 Princeton-Hightstown Road in Ellsworth's center (Intersection of 571 & Cranbury Rd.) in Princeton Junction.

Come enjoy ***great ambience, fabulous food, and friendly service in a quiet and cozy environment***.

Try our delicious ***North Indian, South Indian and Royal Hyderabadi Specialties***.

We serve both Vegetarian and Non-Vegetarian entrées.

**Ganges offers Lunch Buffet Tuesday - Sunday**

**and**

**A Grand South Indian and Hyderabadi Dinner Buffet On Thursdays**

**PARTY and CATERING for all occasions.**

**Please call 609-750-1550 for details.**

# *VIJAYA CORALS*

***East Brunswick, NJ***

***Ruby, Emerald, Sapphire, 22ct Jewelry***

***Best Quality Red Italian Coral strands, Roses, Pink Coral Strands, Roses, Jades, Jade leaves Pearls, Gold Stone, Garnets, Lapis etc.,***

***Fashion Jewelry –***

***Necklaces, Earrings, Bracelets & Pendants***

**CALL - VIJAYA**

**TEL: (732) 257 - 1576, Toll Free:1 800 711-1033**

**E-mail:** vijaya@vcorals.com

**Website: www.vcorals.com**

## ప్రపంచ వనితలు

విక్టోరియా ! బ్రిటిష్ రాణి
విక్టరీల వింత సోయగము.
వేయిపాయలై వేవేగ జారె
విప్పారిన కుచ్చుల గౌను,
విసిరివిసరని విసనకర్ర చేతిన
వెదజల్లె బ్రిటిష్ పరిమళం.
ప్రపంచమునే చేపట్టిన కాంత
వీర, కారనేషనుల కదంబ రాణి
**విక్టోరియా బ్రిటిష్ వనిత.**

విక్టోరియా! ఈజిప్ట్ వనిత
వెల్లివిరిసే అందాలని
పలుచటి ముసుగున దాచి,
నిలువెల్ల నగల వెలుగు
నిలిపి నాణ్యమై, స-రసమై
వలపుతో మగవాని చూపులను
సోలిన మీన నేత్రాల దాచె,
వాలె మగవాడి ఒడిన,
వగలొలికే ధైర్య నల్లకలువ
**విక్టోరియా ఈజిప్ట్ వనిత.**

విక్టోరియా ఫ్రెంచి వనిత
ప్రపంచ అందాల అతివ
ఫాషన్ పోకడపు వలువలే
ఫ్రెంచిటోపీల, సెంటుల
వయ్యారపు నడకలతో
మగవారిని టోపిలో వేసె.
వెలిగే విరిసీ విరియని
అందాల లావెండరు,ధీర
**విక్టోరియా ఫ్రెంచివనిత.**

విక్టోరియా స్పానిష్ వనిత
విలాస యవ్వన శోభలే.
లేసుల రాసి గౌనులో,
టకటకలాడే స్టెప్పుల
టాప్ డాన్స్ లో దాచె.
మగవాడి సరసన ముద్దుగ
నిలబడి అడుగులో అడుగు
వేసి నాట్యం చేయించే
విరిసిన తెల్ల గులాబీ కొప్పుల
ఒప్పులగుప్ప నెరజాణ
**విక్టోరియా స్పానిష్ వనిత.**

విక్టోరియా గ్రీకు వనిత
వెలిగే దివ్వెల అందం.
గాంధారశిల్ప శరీరం,
బంధము జారే రోబులో దాచె.
పారమార్థికం తత్వము కలబోసి
మగవారి బంధంలో చిక్కి
చిక్కక, గెలిచే గీర ఎర్ర కలువ
**విక్టోరియా గ్రీకు వనిత.**

విక్టోరియా జపాను బొమ్మ
విచిత్ర చందం అతివ అందం.
'కిమోనో' చిత్రమైన నడకలో
చేతి వన్నెల విసనకర్రలో దాచె.
చిన్నచిన్న మెరిసే కన్నులతో,
చిలిపిగా జపాను 'టీ' కప్పులో
మురిపెముగా మగవానిని ముంచి
మరులతో సురలోకము చూపె
మదవతి, వెదురు పొదల
**విక్టోరియా జపాను వనిత.**

విక్టోరియా ఆఫ్రికా వనిత
అమెజాను అడవిలోని అందం.
నల్లని శరీర సొగసులను
తెల్లని పూల 'కఫ్తాను' దాచె.
కాంతిని వెదజల్లె కన్నుల,
ఎదనింపె మంద్రస్వరముల,
మేను పులకించె నృత్యముల,
మగవారి మనసున దాగే
'మస్క్' ల మత్తైన ,నల్ల కలువ
**విక్టోరియా ఆఫ్రికా వనిత.**

విక్టోరియా అమెరికా వనిత
అచ్చెరువొందే అందం.
రంగు వలువల కొలిచే అందం.
నీలి వెన్నెల కళ్ళు, రంగు
చేతిగోళ్ళు, కాలిగోళ్ళు,
బంధించె మగవారిని బాహ్యంగా.
ప్రేమ సంకెళ్ళు వేసె చేతిగోళ్ళు,
బంధించె పాదాల మగవారిని.
గోళ్ళ రంగు ఆరకనే తెంపె
ప్రేమ సంకెళ్ళను, బంధమును.
ఐడెంటిటీ కోరే ప్రవాసిని,
అందమైన గడసరి ఎర్రగులాబి
**విక్టోరియా అమెరికా వనిత.**

విక్టోరియా అరబ్ వనిత
అమాయకపు అందాల బరిణ.
కన్నుల తేజం, గౌర వర్ణం.
నల్లని బారు కురులను ,
మిన్నుతాకే ఆలోచనను,
నల్లని ముసుగున దాపెట్టె.
అరబ్ బరిణకు తాళంవేసి
గొలుసులు కట్టె మగవాడు.
తన మనసు రంజింప చేర్చె
మిగత బరిణలతో ఆస్తిగ.
అస్తిత్వం కోల్పోయి మిగిలే
ఆస్తిగా దీన దిల్ బహారు
**విక్టోరియా అరబ్ వనిత**

విక్టోరియా సీత ఆరుగొలను
అరవిరిసిన హిందూ అందం.
ఆరుగజాల చీరెను,అలవోకగా
అందంగా చుట్టుకొని, పైటవేసి
మగవానిని ఒడుపుగా చేపట్టె.
తంత్రముతో వారిని బంధించి,
మరులు గొలిపి మంత్రమేసి
చీరకొంగుతో ముడివేసే.
వినయమే తన ధ్యేయమని
హిమాలయ చందం అలరించె.
ముగ్ధ మనోహరి, ముద్దమందారం
**విక్టోరియా సీత, హిందూ వనిత.**

ఏరీ విక్టోరియాలు?
వారి విరిసిన అందాలు!
మటుమాయమైనాయి
మరుగు పడిన చరిత్రలో.
మల్లెలు లేవు, మణులు లేవు,
మమత లేదు, మనువు లేదు.
మెరిసే ఆర్టిఫిషియల్ పువ్వే
**ఆధునిక విక్టోరియా.**

విక్టోరియా ఆధునిక వనిత
వికటపు అందాల పువ్వు.
షార్టులు, గుడ్డపీలిక బ్రాలతో
అందం ఆరబోసె. పారబోసె.
పలుచటి బట్టల జాలరుల,
బట్టబయలు చేసె అందం
వలలో పడవేసెను మగవానిని.
కలలు పండింపకోలేక
వలలో పడిన మగవానికి
దాసోహమై మనుగడ
పోగొట్టుకునే పడతి.
దైన్యపు జిల్లేడు పూబోడి
**విక్టోరియా ఆధునిక వనిత.**

'సాయిలక్ష్మి' 5008 కొలంబియా
సర్కిల్ హామిల్టన్.ఒహాయో 45011

# సర్వధర్మ సేవా కేంద్రం

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి ప్రతిభ దశ దిశల ప్రాకుతోంది. శ్రీవారి భక్తులు ప్రపంచంలో 173 దేశాలలో ఉన్నట్లుగా తెలుస్తోంది . ఈ సంఖ్య ప్రతి సంవత్సరమూ పెరుగుతోంది. వారిలో చాలా మంది సాయి మహిమను గురించి వినడం, చదవడమే కాక ప్రత్యక్షం గా అనుభవించి ధన్యులైనారు, అవుతున్నారు. బాబా వారి దర్శన, స్పర్శన, సంభాషణలకై ఉవ్విళ్ళూరుతూంటారు. ప్రతి ఏటా అనేక దేశాలనుంచి వందలాదిమంది చిన్న, పెద్ద బృందాలలో (groups) పుట్టపర్తికీ, బెంగుళూరులోని White field కీ తీర్థ యాత్రలు జరుపుతూంటారు. భగవాన్ బాబా వీరిలో కొందరికి group interview లు ప్రసాదించి ప్రేమ, సేవ, అధ్యాత్మిక విషయాలను బోధించి, వారి వారి వ్యక్తిగత సమస్యలకు పరిష్కార మార్గాలు సూచిస్తూంటారు.

భారత దేశంలో సుందరం, శివం, ధర్మక్షేత్ర వంటి భవనాల మాదిరి యితర దేశాలలో కూడా సాయి భక్తులు కొన్ని సాయి భవనాలను నిర్మించి ఎంతో భక్తి శ్రద్ధలతో భజనలు, సేవా కార్యక్రమాలు, బాల, కౌమార మనోవికాస కార్య క్రమాలు కొనసాగిస్తున్నారు. ఉదాహరణ: కెనడాలోని అటవా (Ottawa) నగరం, న్యూజిలండ్, ఇంగ్లండ్, అర్జంటీనా ల వంటి దేశాలలో పై కార్యక్రమాలు జరుగుతున్నాయి. అమెరికాలో మొట్ట మొదటి సారిగా ఇటువంటి పథకం న్యూజెర్సీలో సాగుతోంది. అక్కడి సాయి భక్తులు చేరి 15,500 sq.ft. భవనాన్ని రెండు దశలలో కట్టడానికి ప్రయత్నాలు జరుపుతున్నారు. హవెల్ అనే నగరంలో 9 ఎకరాల ప్రదేశం ఈ కట్టడానికి పుణ్య స్థలంగా నిర్ణయించబడింది. "సర్వ ధర్మ సేవా కేంద్రం" పేరుతో ఉన్న ఈ భవన నిర్మాణ కార్యక్రమం భగవాన్ బాబా వారు పరిశీలించి దీవించడమే కాక ఎంత వ్యయంతో ఈ భవన నిర్మాణం జరగాలో కూడా నిర్దేశించారు. హవెల్ పట్టణ ప్రముఖులు, ఇంజనీర్లు, ఈ ప్రణాళికలను సునిశితంగా పరిశీలించి నిర్మాణానికి ఏకగ్రీవంగా అమోదించారు. 2003 లో శంఖుస్థాపన చేసి అక్టోబర్ 2004 లో నిర్మించే ప్రదేశాన్ని శుభ పరిచారు.

అట్టి సందర్భంలో హిందూ, బుద్ధ, క్రైస్తవ, యూద, సిఖ్, ముస్లిం ప్రార్ధనలు అయామత ప్రముఖులతో జరుపబడ్డాయి. కట్టడం పని May/June 2005 లో ప్రారంభం కాబోతోంది. సాయి భక్తులే కాక ఇతరులు, పుర ప్రముఖులు సంతోషించడమేకాక ఎప్పుడు పూర్తవుతుందా అని వేలాది కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ప్రప్రథమంనుండీ ఈ పథకంలో స్వామి హస్త ప్రభావం తెలుస్తూనే ఉంది. స్వామి దయ వలన 9 ఎకరాల భూమిని అసలు ధరలో నాల్గవ వంతుకే కొనగలిగారు అక్కడి సాయి భక్తులు. ఈ భవన ప్రణాళిక అమోదం విదేశేయులమీద గౌరవం తగ్గిన 9/11 రోజులలోనే వచ్చింది. అనుకోని విధంగా కొన్ని వేల డాలర్లు వ్యయంచేయనవసరం లేకుండా పనులు జరిగి పోయిన సంఘటనలున్నాయి. అంతకు ముందు అక్కడలేని సాయి భక్తులు, ఇంజనీర్లు, సరిఅయిన సమయంలో వచ్చి, స్వచ్ఛంద సేవ చేసి ఖర్చు తగ్గించడమేకాక తాము ధన్యులైనారు.

ఈ భవన నిర్మాణం పూర్తి అయినపుడు ఒక పెద్ద (సుమారు గా 800 -1000 భక్తులకు సరిపడు) భజన మందిరము, స్వామి కొరకు ఒక విశాలమైన గది, బాలవికాస్ వంటి వాటికి నాలుగు పెద్ద గదులు, క్రింద అంతస్తులో భోజన సదుపాయాలు ఉంటాయి. ఇవి కాక భవనం వెనకవైపు అటస్థలం, ప్రక్కన సుమారు నూరు కార్లు పట్టడానికి తగిన వసతులూ ఉంటాయి.

ఈ భవన నిర్మాణ పథకం నిర్వాహకులు ప్రతి ఏటా స్వామిని దర్శించుకుని అంతవరకూ జరిగిన విషయాలను మనవి చేసుకుంటూ, స్వామిచెప్పిన రీతిలోనే సర్వమూ నిర్వహిస్తున్నారు. వీరందరి భక్తియుతమైన కృషి, స్వామి కరుణ వలన సఫలీకృతమై, ఈ కోవకు చెందిన భవనాలలో అమెరికాలో ఇది మొట్టమొదటిదిగా త్వరలో నెలకొల్పబడి, ప్రారంభోత్సవం జరుపుకొనగలందులకు స్వామిని ప్రార్థిద్దాం.

లోకా: సమస్తా: సుఖినో భవంతు.

సర్వ ధర్మ సంఘం, హవెల్, న్యూ జెర్సీ, యు. యస్. ఏ.



FRONT (SOUTH) ELEVATION

## Hello Readers!

As part of its service to our members, TFAS (Telugu Fine Arts Society) will be pleased to publish free of cost the following information about our life members and their families in our flagship magazine, Telugu Jyothi:

- Birth
- Monumental Birthdays
- Wedding Announcement
- Milestone Wedding Anniversary
- Graduation
- Creative/professional achievements
- Obituary

Members are requested to send the information for publication by email to ramakrishnaseethala@yahoo.com, or mail to:
Dr. Ramakrishna Seethala
President, TFAS
17 West Kincaid Drive
West Windsor, NJ 08550
Please include your name, address, phone number and email address for correspondence.

## Answers (Proud To Be an Indian)

1. **Vinod Khosla**
2. **Vinod Dahm**
3. **Azim Premji**, CEO of Wipro Industries.
4. **Sabeer Bhatia**
5. **Arun Netravalli**
6. **Rajiv Gupta**
7. **Sanjay Tejwrika**
8. **Victor Menezes, Rajat Gupta, and Rana Talwar**.


FEDERAL RESERVE NOTE
50 OFF 100% GUARANTEE SATISFACTION 50 OFF
*Call George, to discuss your invitation needs*
1-800-207-7063
TAKE $50.00 OFF Any Order of Invitations *over $275.00*
Our New Collection of Personalized Invitations, Stationery and Accessories are Here
- *Weddings*
- *Graduations*
- *Bridal Showers*
- *Birth Announcements*
- *Birthday Parties*
- *First Communions*
- *Bar Mitzvahs*
- *Holiday Cards*
- *and so much more...*



*We're always open - visit us on the web:* www.personalizedprinting.biz email: gpp107@comcast.net
PERSONALIZED PRINTING
FIFTY DOLLARS


# TELUGU FINE ARTS SOCIETY

(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION : CORP. NO: 0100217288)
6, Lake Shore Drive, Parsippany, 07054, Phone : (973) 335-7671

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________ Last Name ________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Last Name ________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Maiden Last Name ________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH ________ ________

ADDRESS: ________ Number Street Apt#
________ City State/Zip code

PHONE: ________ Home (Member) ________ Office (Member)
________ E-mail ________ Office Phone (Spouse)

OCCUPATION: ________ Member ________ Spouse

I do not have any obligation to publish my name / spouse's name / children's names / children's ages / date of birth / address / phone number / e-mail / my occupation / spouse's occupation in TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: ________ DATE: ________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL $35/YEAR
(CANADIAN MEMBERS ADD US $50 FOR LIFE AND US $10 FOR ANNUAL)

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, c/o, Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550.
Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail, which normally takes about 2-3 weeks before it reaches the addressee. **US Post Office do not redirect bulk mail.** When it is returned to us, it costs $ 0.75each time. **Please send us your new address every time you move promptly.**

| Effective Date: |
|---|
| Name: |
| New Address: Street: |
| City, State, Zip: |
| Phone & E-Mail: |
| Old Address: Street: |
| City, State, Zip: |

Mail to: TFAS c/o, Dr. Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550. Your cooperation is appreciated.

**ARAVIND DOSHI, M.D.** (Gujarati & Hindi)
**VANI MADDALI, M.D.** (Telugu, Kannada & Tamil)
Internal Medicine/Primary Care Physician
(Board Certified)

High Blood Pressure, Diabetes, and High Cholesterol are "Silent Killers"
Tight control will prevent heart attack and stroke.

## PREVENTION IS BETTER THAN CURE

- **Accept Medicare, Medicaid, all NJ Family Care Plans & other HMOs and PPOs**
- **College Physicals, all vaccinations and weight loss management**
- **Preventive Cancer Screening**
- **Hospital affiliation with J.F.K. Medical Ctr., Muhlenberg Medical Ctr., St. Peters Hospital**
- **Professional and Courteous Service Guaranteed**

OFFICE HOURS: **Monday to Friday 9:30 am to 6:30pm. Saturday 10:00am to3:00pm**

**906 Oak Tree Road, Suite J, South Plainfield, NJ 07080**
**(Corner of Oak Tree Road & Park Avenue)**

**Tel: (908) 822-2277**

# LIVINGSTON PEDIATRICS



Health care needs of *infants, children and adolescents*
Your child's health needs are served quickly and appropriately

**RAMALAKSHMI YERRAMILLI, M.D., F.A.A.P**
**BOARD CERTIFIED IN PEDIATRICS (female doctor)**

**Providing specialized pediatric personal care for over 20 years**

*Affiliated with*

**ST. PETER'S UNIVERSITY HOSPITAL**
**ROBERT WOOD JOHNSON UNIVERSITY HOSPITAL**

***We Welcome New Patients***
***Evening, Daytime and Weekend hours available***

*345 Livingston Avenue*
*New Brunswick, NJ 08901*
*732-246-7171*
*www.livingstonpediatrics.com*

***Over 20 health care insurance plans accepted***
***Fully modernized office with the state of art diagnostic equipment***

***Multi lingual staff***
***(Telugu, Hindi, Gujarati, Spanish)***

# అశ్రుతర్పణం

- వడ్లమాని కార్తీక్

సాయంత్రం నాలుగు గంటలయింది. వీధి బాల్కనిలో నిల్చున్నాడు రాఘువ. దూరంనుండి, స్కూల్ పిల్లల్ని తరిమే బంటోతులా సముద్రగాలి శరీరాన్ని చుట్టుముట్టింది. ప్రాణం హాయి గొలిపింది. ఉదయం రమణయ్య ఫోన్ కాల్ గుర్తు కొచ్చింది.

"అరే రాఘువా, ఒంట్లో బాగలేదు, గవర్నమెంట్ హాస్పిటలో వున్నాను. ఒక్కసారి వస్తావ్వా, నిన్ను చూడాలని వుంది" అన్నాడు రమణయ్య. చిన్నప్పుడు రమణయ్య, తనూ ఒకే వీధిలో వుండేవారు. రమణయ్య తనకంటే ఆరేడేళ్ళు పెద్ద. తను ఏపుగా వుండడంవల్ల, ఎత్తులో ఇద్దరికీ అంత వ్యత్యాసం కనిపించేదికాదు. రమణయ్య అంటే చిన్నప్పటినుండీ తనకో చెప్పలేని అనుబంధం. రమణయ్య ముఖం కళగా, చిన్న పలువరుసతో, అందంగా వుండేది. చెప్పలేని అనుభూతితో తను రమణయ్య చుట్టూ తిరిగేవాడు. రమణయ్య మురళి వాయించేవాడు. "నాకూ నేర్పరా" అంటే" మా మాష్టారి దగ్గరకురా, నేర్చుకుందువుగాని" అనేవాడు. అయ్యబాబోయ్, ఈ చదువుల పంతుళ్ళే ప్రాణాలు తోడేస్తుంటే, ఇక సంగీతం కూడానా అని దాన్ని వదిలేసాడు. హైస్కూల్ చదువు కాగానే రమణయ్య బడిపంతులుగా చేరిపోయాడు. రాఘువయ్యని తండ్రి పైచదువులకి పంపేడు. రమణయ్య సిగరెట్లు అలవాటు చేసుకున్నాడు. "ఆ రామిగాడితో చేరితే వాడి సిగరెట్ల అలవాటు వీడికీ అంటుకుంటుంది" అన్న అమ్మ హెచ్చరిక వాళ్ళిద్దరిని దూరంచేసింది. రమణయ్య పెళ్ళిచేసుకొని, నలుగురు ఆడబిడ్డల తండ్రి అయ్యాడు. తనూ, పెళ్ళి, సంసారం, పిల్లల ఝంఝాటంలో పడిపోయాడు. ఆ సిగరెట్ల అలవాటే ఈనాడిలా అతన్ని గవర్నమెంట్ ఆస్పత్రిలో పడేసింది ..... ఆలోచనలను కట్టి ఆటో ఎక్కి ఆస్పత్రికి బయలుదేరాడు రాఘువ.

వార్డులోకి వెళ్ళి, రమణయ్యను చూసిన రాఘువ మనస్సు చివుక్కుమంది. అస్థిపంజరంలా మంచానికి అతుక్కుపోయాడు అర్థాంగి బత్తాయి తొనలు వలుస్తోంది. కళ్ళలో కాంతి, ముఖమీద చిరునవ్వు, మచ్చుకైనా నెరవని జుట్టు." అరే రాఘువా నిన్ను చూడాలనిపించి ఫోన్ చేశా రా.. రా" అంటూ వీపుమీద చెయ్యివేసి మంచమీద కూర్చొబెట్టుకున్నాడు రమణయ్య. మనిషిని చూడగానే రోజులో, వారాలో అనిపించింది రాఘువకు. తన ఆలోచనలను పసిగట్టి అన్నాడు రమణయ్య "నాకోసం బాధ పడటం లేదురా... మా బావ కూతురు అమ్మలు లేదూ... నీకొడుక్కి చెప్పొచ్చారు. తెల్లగా దొరల పిల్లలా వుండేది. పెళ్ళి చేసుకొని అమెరికా వెళ్ళింది. అ అమ్మాయికి కేన్సరంట. మా బావ ఉత్తరం రాసాడు, తనూ వెళుతున్నానని. నువ్వు అమెరికా వెళుతున్నావటకదా! ఒక్కసారి వెళ్ళి చూడరా" అన్నాడు కండ్లు తుడుచుకుంటూ రమణయ్య." నువ్వింతకు ముందు చెప్పేవు అమ్మలు గురుంచి. నా కొడుక్కి దగ్గరలోనే ఉంటారు వాళ్ళు. తప్పకుండా వెళతాను" రమణయ్య చేతిలో చేయి వుంచి, తను ఇవ్వాలనుకున్న వెయ్యి రూపాయలు అతని భార్య చేతిలో పెట్టేడు రాఘువ." మళ్ళీ ఎన్నాళ్ళకు తీర్చగలను.. వద్దండీ" చేయి వెనక్కి తీసుకొంది కళ్ళనీళ్ళతో రమణయ్య భార్య." అవసరం లేదమ్మా, నా అన్నలాంటి వాడు." రమణయ్యను చూస్తూ కళ్ళు తుడుచుకున్నాడు రాఘువ .

కొడుకు సింహంతో అమెరికాకి ప్రయాణం కట్టిన పది రోజులకే రమణయ్య పోయినట్లు విన్నాడు రాఘువ. భార్య పోయి రెండేళ్ళయ్యింది. తను అరాధించే రమణయ్య సిగరెట్లకి బలి అయిపోయేడు. నిర్లిప్తత ఆవరించింది రాఘువని. అయినా అమ్మల్ని చూడాలని చిన్న కొడుకు సింహంతో చెప్పాడు రాఘువ. అమ్మలు వాళ్ళు కూడా న్యూయార్కు దగ్గరలోనే ఉంటారని విన్నాడు రాఘువ. ఏమనుకుందో ఏమో! కోడలు..." వాళ్ళు ఈ ఊళ్ళో లేరు . డెట్రాఇట్ వెళ్ళి పోయేరు" అంది వీధిలోకి వెళుతూ! నమ్మేడు రాఘువ. మరుచటి రోజు ఉదయాన్నే కోడలు బయటకు వెళుతూ ఉంటే కూరగాయలు కొనడానికేమో అనుకున్నాడు రాఘువ. ఇంతలో ఫొన్ రింగయ్యింది. అవతలి కంఠం ఎక్కడో పరిచయం ఉన్న కంఠం." హల్లో మావయ్యగారూ, నేనూ లక్ష్మిని. అత్తయ్యగారు పోయేరని విని చాలా విచారించాము. ఏమిటో దేముడి మాయ. అమ్మలు చూడండి.. అటా ఇటా అని ఉంది" కన్నీళ్ళతో ఉంది అ గొంతు.

"అమ్మలు ఎక్కడ ఉంది?" అడిగాడు రాఘువయ్య." ఇక్కడే ఈ న్యూయార్క్ hospital నుండే చేస్తున్నా. మీ కోడలు ఇంట్లో ఉంటే బార్లీ కాసిని ఎక్కువగా తెమ్మని చెప్పండి" అంది లక్ష్మి. ఇంతకు ముందు తను ఈ దేశం వచ్చినప్పుడు అమ్మలు వాళ్ళు, తన కొడుకు కుటుంబం ఒకే ఎపార్ట్‌మెంట్ కాంపౌండులో ఉండేవారు. ఇప్పుడు ఇద్దరూ మహల్ లాంటి ఇళ్ళు కొన్నారు. అమ్మల్ని చూడాలన్న కోరిక చంపేసుకున్నాడు రాఘువ. ఈతరం మగాళ్ళందరికీ అర్థాంగి అడుగుజాడలే తనకు తెలిసినంత మట్టుకు.

ఇక కోడలు ఎందుకు దాచిందో? తనీ రహస్యం బయలు చేయడం ఎందుకు? అమెరికాలో కారు లేనివాడు కాళ్ళు లేనివాడే! ఇండియాలో అయితే ఇలాంటి పరామర్శలకు ఐదారు మైళ్ళయినా లెఖ్ఖ చేయకుండా వెళ్ళేవాడు తను.

నెల తిరక్కుండానే పెద్దాడు భరద్వాజ చికాగొనుండి, మనవడు బ్రాహ్మ graduation కి రమ్మని పిల్చాడు. పిల్లవాళ్ళకి పరీక్షలున్నాయని, తాము రాలేమని, రాఘువని ప్లేన్ ఎక్కించారు సింహం, భార్య.

భరద్వాజ దగ్గరకొచ్చిన తర్వాత, కొన్నాళ్ళకి సునామి ప్రళయం వచ్చింది. మనుష్యుల మనుగడ నీటి బుడుగ వంటిది. ముసలి వగ్గులను వదిలిపెట్టి క్కురకుంకలని, వయసులో ఉన్నవాళ్ళని తన గర్భంలోకి లాక్కుంది. అంతా అ భగవన్నాటకం... అనుకున్నాడు భరద్వాజ. మరునాడు బ్రాహ్మి graduation కి డార్లీన్ అనే పిల్ల బోస్టన్ నుంచి డబ్బులు కలిసి వస్తాయని అర్ధరాత్రి, అపరాత్రి అని లేక ఒక్కర్తీ కారులో drive చేసుకుంటూ రావడం చూసి ఆశ్చర్యపోయాడు రాఘువ.

స్నేహమో! జీవితం , స్నేహమేరా శాశ్వతం అన్న SP గొంతుక గుర్తుకు వచ్చింది రాఘువయ్యకు. తరువాత భోజనాల దగ్గర తెలుసుకున్నాడు రాఘువయ్య.. 12 సంవత్సరాల వయస్సులో డార్లీన్ తండ్రిని కేన్సర్ జబ్బు వల్ల కోల్పోయిందనీ, తల్లి మళ్ళా పెళ్ళి చేసుకోకుండా ఇద్దరి పిల్లల్ని పెంచిందనీ. మనస్సు విలవిల లాడిపోయింది రాఘువయ్యకు.

మర్నాడు పార్టీనుండి ఇంటికి వచ్చిన తర్వాత ఫోన్ చేసి చెప్పేడు సింహం, అమ్మలు పోయిందని. కడసారిగానైనా చూడలేకపోయానే, రమణయ్య మాట నిలుపుకోలేకపోయానేనని బాధ పడ్డారు రాఘువయ్యగారు. "నాన్నా, ఆ కట్లు, గొట్టాలు ఆక్స్‌జన్ అవన్నీ మీరు తట్టుకోలేరని మీకు అమ్మలు గురించి చెప్పలేదు" నసుగుతూ అన్నాడు సింహం. తను ఆరుగురిని అమ్మ, నాన్న, అత్త, మామ, జానకి, బామ్మరిదినీ మంట కర్పించాడు. ఇవో లెక్కా... అనుకొని మాట్లాడలేక ఫోన్ పెట్టేశాడు. అమ్మలు, రమణయ్య ఆఖరి ప్రయాణం కలిసే చేస్తున్నారేమో అనుకున్నాడు ఆకాశంలోకి చూస్తూ !

ఆరోజు సాయంత్రం మనుమడు రాం మైల్ పట్టుకొచ్చి" తాతయ్యా ఇదిగో యువర్ బుక్" అంటూ తెలుగు జ్యోతి అందించాడు. పుస్తకం తెరిచి చూసిన రాఘువకు "అమ్మలు భర్త, కొడుకులు" కుంకుడుకాయలంత అక్షరాలతో వ్రాసిన తమ అవేదన, అమ్మలు ఫొటో కొట్టచ్చినట్లు కనబడ్డాయి. అ ఫొటోలో చీరకట్టుకొని, చిరునవ్వుతో పదహారణాల తెలుగుతనంతో అమ్మలు "మీకోసం, మీఇంటికే వచ్చాను" అన్నట్లుగ రాఘువయ్యకు అనిపించి, ఒక క్షణం మ్రాన్పడిపోయాడు. తన కోరిక తెలుసుకొని అమ్మలు పుస్తకరూపంలో వచ్చిందా? అన్న ఆలోచన నుండి తేరుకోకుండానే తన పనిమనిషి ముత్యాలు ఒకరోజు ఇల్లూడుస్తుంటే మెడమీద నల్లటి పనసపిక్కంత కాయ కనిపించి, ఇదేమిటీ? అని భార్య జానకి 4-5 సంవత్సారాల క్రితం అడగడం గుర్తుకు వచ్చింది. తరువాత అది కేన్సరని నిర్ధారణ కావడం, మరణబాధ అనుభవించడం, కోమాలోకి పోవడం అన్నీ మూడు నెలల్లో సినిమారీళ్ళలా అయిపోయాయి. ఒక రోజు ముత్యాలుని చూద్దామని ఉదయం 7 గంటలకి బస్ దిగి వెళుతూంటే ఎదురుగా బాజా భజంత్రీలతో ఒక పాడె వెళ్ళటం చూసి కొయ్యబారిపోయాడు రాఘువయ్య. ముత్యాలు పాడె ముందు మొగుడు, వెనుక ముదుసలి తల్లి, పిల్లలూ గుండెలు బాదుకుంటూ కనిపించారు. ఏమిటీ! తనకీ, ముత్యాలుకి అనుబంధం? ఈ అఖరి మజిలీ ఇంత హృదయ విదారకమా? ఇది అమ్మలు రెండవ అనుబంధమా! కన్నీరు తుడుచుకుంటుంటే "డాడీ, తాతా క్రయింగ్" అన్న రాం మాటలకు "హిజ్ థింకింగ్ అఫ్ గ్రాండ్‌మా" అన్న భరద్వాజ సమాధానం రాఘువయ్య చెవులకు దూసుకు వచ్చింది. జానకి కోసం కాదు, పసిపిల్లలకోసం, తల్లి తండ్రులకొరకు, అలమటించే ఆవేదనే ఈ అశృతర్పణం అనలేకపోయాడు రాఘువయ్య.






**Dentistry For All Ages**

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

## DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation
**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*
**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions
**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*
**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers
**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards
**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- ☐ **Affordable Quality Dental Care For Entire Family**
- ☐ **Special Courtesy For Patients Without Insurance**
- ☐ **Gentle Care for Sensitive Patients**
- ☐ **Personalized Care for All Ages**
- ☐ **Most Insurance Plans Accepted**
- ☐ **Senior Citizens Discount**

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

# 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

# S. V. Tech Inc.

**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**

- **Hiring Skilled & Experienced Software Consultants**
  with more than one year Project experience in:

  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.

- We also Conduct Review / Fresh up Classes for
  **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits
  **Including in-house training and continuing education.**

- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES



FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# SUBRAHMANYAM GANTI

## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**

**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*

**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**

**Emergencies seen promptly**

Convenient Hours

Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.

Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

AMERICAN EXPRESS
Travel Services
Representative

# Shanthi Travel, Inc,

194 DIAMOND BRIDGE AVE., HAWTHORNE, NEW JERSEY 07506
973-423-4444
Fax: 973-423-4459

**Shanthitravel@yahoo.com**

SATYAM SRIKONDA, PRESIDENT

**Authorized Ticket Agent for All Major Airlines to India, Europe, Asia and anywhere worldwide.**

Full Service Cruise, Tours & Travel Service Office Part of American Express Travel Network of 1700 Travel Offices worldwide offering personalized attention

* Professional planning from beginning to end
- FEE-FREE AMERICAN EXPRESS TRAVELERS CHEQUES
- Comes with free passport and credit card replacement Assistance.
  Ask us about additional Benefits and special prices available for booking tours and cruises for American Expresss Cardholders.
  Experienced Travel Counselors to plan, assist and Help for Group Travel for Families,Reunions and Continuting Education Programs.

Hours: Monday-Friday – 10 AM – 5 PM
Saturday -- 10 AM – 12 Noon
FOR EMERGENCIES PLEASE CALL:
973-423-4444 ANY TIME.